# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 105 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | గురువారం 05 జూన్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 105 05-06-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-






## ఆర్సీబీ సంబరాల్లో విషాదం..

చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట... 8 మంది మృతి

### రెండు దశలలో..
# కులగణన

మోదీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్




**న్యూఢిల్లీ జూన్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

రెండు దశల్లో దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని నిర్ణయం తీసుకుంది కేంద్రం. ఈ మేరకు నేడు ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేబినేట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.. వచ్చే ఏడాది అక్టోబర్ 1వ తేదీ నుంచి తొలి దశ కుల గణన చేపట్టడానికి ప్లాన్ చేస్తుండగా.. 2027 మార్చి 1వ తేదీ నుంచి రెండో దశ కుల గణన చేయాలని సన్నాహాలు చేస్తున్నారు. ఇక, తొలి దశలో ఉత్తరాఖండ్, జమ్మూ కాశ్మీర్, లడాఖ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో కుల గణన చేయబోతున్నామని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. కాగా, రాబోయే జనాభా గణన,

మిగిలింది 2లో..

### జులై 21 నుంచి
## పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు



**న్యూఢిల్లీ జూన్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల షెడ్యూల్ విడుదలైంది. జూలై 21 నుంచి ఆగస్టు 12 వరకు సమావేశాలు జరగనున్నాయి. ఈ మేరకు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు బుధవారం ప్రకటించారు. మూడు నెలల విరామం తర్వాత ఉభయ సభలు ప్రారంభం అవుతున్నాయి. పార్లమెంట్, రాజ్యసభ ఉదయం 11 గంటలతో సమావేశాలు ప్రారంభం కానున్నాయి. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు జనవరి 31న ప్రారంభమై ఏప్రిల్ 4న ముగిశాయి. అనంతరం ఉభయ సభలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. ఇక

మిగిలింది 2లో..

### ఏపీలో యోగాంధ్ర 2025లో ప్రజల భాగస్వామ్యంపై
## ప్రధాని మోదీ స్పందన

- ఏపీలో యోగాంధ్ర కార్యక్రమాలపై మోదీ ప్రశంశ
- చిత్తూరు జిల్లా పులిగుండు ట్విన్ హిల్స్‌లో యోగాంధ్ర 2025
- ఫోటోలను ఎక్స్‌లో షేర్ చేసిన కేంద్ర మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్
- కేంద్ర మంత్రి ట్వీట్ ను రీపోస్టు చేసిన ప్రధాని మోదీ



### చంద్రబాబుతో ఆస్ట్రేలియన్ కాన్సుల్
## జనరల్ భేటీ



**అమరావతి జూన్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆస్ట్రేలియన్ కాన్సుల్ జనరల్ సిలై జాకీ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ

మిగిలింది 2లో..

### రాష్ట్రంలో 'వెన్నుపోటు దినం'
## విజయవంతం

వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి

**తాడేపల్లి, జూన్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**




కూటమి ప్రభుత్వ మోసాలను ప్రశ్నిస్తూ వైయస్ఆర్‌సీపీ నిర్వహించిన 'వెన్నుపోటు దినం' విజయవంతం అయ్యిందని వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి వెల్లడించారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల హామీలను నెరవేర్చకుండా కూటమి ప్రభుత్వం ఏడాది కాలంగా ప్రజలకు చేసిన మోసాన్ని ప్రశ్నిస్తూ వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ 'వెన్నుపోటు దినం'కు పిలుపునిస్తే, అందులో అన్ని వర్గాలు భాగస్వాములయ్యాయని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ర్యాలీల్లో పాల్గొని ఈ ప్రభుత్వ మోసపూరిత వైఖరిపై తమ ఆగ్రహాన్ని ప్రదర్శించారని అన్నారు. ఈ శాంతియుత ర్యాలీలను అడ్డుకునేందుకు కూటమి ప్రభుత్వం కుట్రలు చేసి పలువురు నాయకులను హౌస్ అరెస్ట్‌ల పేరుతో వేధించిందని మండిపడ్డారు. చంద్రబాబు మూడు పార్టీలను కూడగట్టుకుని కూటమి పేరుతో అమలు చేయలేనని ముందే తెలిసినా కూడా పలు హామీలను ప్రజల ముందు పెట్టి, అన్ని శక్తులను కూడగట్టుకుని అధికారంలోకి వచ్చారు. ప్రజలను భ్రమల్లో పెట్టి అధికారంలోకి వచ్చి ఏడాది కాలం అయ్యింది. ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం, ముఖ్యంగా చంద్రబాబు ప్రజల్లో విపరీతమైన వ్యతిరేకతను మూటగట్టుకున్నారు. దీనికి నిదర్శనే వైయస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొన్న నిరసన ర్యాలీలు. 2019లో ఇదే పరిస్థితిని తెలుగుదేశం ప్రభుత్వం ఎదుర్కొంది. ఆనాడు వైయస్ఆర్‌సీపీ ఒంటరిగా పోటీ చేసి 151 సీట్లు గెలుచుకుంది. తరువాత వచ్చిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కానీ కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రజల నుంచి వచ్చిన ఈ తాజా నిరసనలు దేనికి సంకేతమో చంద్రబాబు గుర్తించాలి.

### ప్రజా తీర్పునకు
# ఏడాది పూర్తి..

క్యాబినెట్ భేటీలో సీఎం చంద్రబాబుకు అభినందనలు



**అమరావతి జూన్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన క్యాబినెట్ భేటీ కొనసాగుతోంది. రాష్ట్రంలో ఎన్డీయే కూటమిని ఆశీర్వదిస్తూ ప్రజలు తీర్పు ఇచ్చి ఏడాదైన సందర్భంగా ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రివర్గ సమావేశంలో చర్చ జరిగింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేశామని మంత్రులు అభిప్రాయపడ్డారు. అనంతరం బల్లలు చరుస్తూ సీఎం చంద్రబాబుకు అభినందనలు తెలిపారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చిస్తున్నారు. కుప్పం నియోజకవర్గంలో రూ. 8.22 కోట్లు వయబిలిటీ గ్యాప్ ఫండ్ విడుదల, శ్రీకాకుళం జిల్లాలో రూ. 5.75 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండ్‌పై చర్చిస్తున్నట్లు సమాచారం.

## జూన్ 4.. రాష్ట్ర రాజకీయాల్లో ..
# చరిత్ర సృష్టించిన రోజు..


### సీఎం చంద్రబాబు

- నాటి గెలుపుపై ప్రజలకు ధన్యవాదాలు
- నాటి ప్రజా తీర్పుతో ఉన్మాద పాలన కొట్టుకుపోయింది..
- వచ్చే నాలుగేళ్లలో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతాం
- కూటమి పార్టీల కార్యకర్తలు, నేతలకు శుభాకాంక్షలు: చంద్రబాబు

**అమరావతి జూన్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఏపీ ఎన్నికల ఫలితాలు వచ్చి ఏడాది అయిన సందర్భంగా నాటి ప్రజా తీర్పుపై 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. నాటి ప్రజాతీర్పుతో ఉన్మాద పాలన కొట్టుకుపోయిందన్నారు. వచ్చే నాలుగేళ్లలో కూటమి ప్రభుత్వంలో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని ప్రకటించారు. నాటి గెలుపుపై ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కూటమి పార్టీల కార్యకర్తలు,

మిగిలింది 2లో..




## సభలో మాట్లాడుతూ కుప్పకూలిన బొత్స సత్యనారాయణ





**చీపురుపల్లి జూన్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ నిరసన ర్యాలీలో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. దీంతో హుటాహుటిన ఆయనను స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ రోజుతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది

మిగిలింది 2లో..

### టైగర్ జోన్ ఏర్పాటుకు..
# ఉత్తర్వులు జారీ..

- పెద్దపులికి సేఫ్ జోన్ - టైగర్ జోన్ ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ
- టైగర్ కన్జర్వేషన్‌గా కొమురం భీం, కాగజ్‌నగర్
- జీవో నెంబర్ 49 రిలీజ్ చేసిన ప్రభుత్వం
- అడవుల్లోకి వెళ్లడానికి ప్రజలకు ఇక ఆంక్షలు
- మూడు రాష్ట్రాల సరిహద్దులకు టైగర్ రిజర్వ్ విస్తరణ



**అదిలాబాద్, జూన్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

పెద్ద పులుల మనుగడ, సంరక్షణకు అనేక సవాళ్లు ఎదురవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం కొమరం భీం, ఆసిఫాబాద్ డివిజన్లను టైగర్ కన్జర్వేషన్ జోన్‌గా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం

మిగిలింది 2లో..

### జగన్ రాక్షస పాలనపై
## సమర శంఖంలా యువగళం

యువగళం పుస్తకంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రశంస



**అమరావతి జూన్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పిన యువగళం పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని యువనేత నారా లోకేష్... డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు అందజేశారు. క్యాబినెట్ సమావేశం సందర్భంగా రాష్ట్ర

మిగిలింది 2లో..



తెలుగురాష్ట్రం
దినపత్రిక

## సంపాదకీయం

# వైపరీత్యాల సుడిలో ఈశాన్య రాష్ట్రాలు

సాధారణంగా జూన్ 1 నాటికి కేరళలో నైరుతి పవనాలు ప్రవేశిస్తాయని, జూన్ 5 నాటికి ఈశాన్య రాష్ట్రాలకు చేరుకుంటాయని అనుకున్నారు. కానీ కేరళలో రుతుపవనాలు ముందుగానే ప్రవేశించాయి. రైతులంతా నైరుతికి స్వాగతం పలికారు. కానీ కేరళ నుంచి రుతుపవనాలు ఉధృతంగా ప్రవేశించి తదుపరి ఉత్తర దిశగా పయనించి అపార విధ్వంసాన్ని సృష్టించాయి. రుతుపవనాల్లో ఇది అరేబియా సముద్ర విభాగం. కేరళలో ప్రారంభమైన ఒకటి రెండు రోజుల తరువాత కొన్ని సార్లు ఏకకాలంలో బంగాళాఖాతం విభాగం రుతుపవనాలు అండమాన్ నికోబార్ దీవుల నుంచి ఈశాన్య రాష్ట్రాల్లో తరచుగా ప్రవేశించడం జరుగుతుంది.

అయితే ఈ తూర్పు ప్రారంభం వరదలకు, కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతోంది. సాధారణంగా జూన్‌లో వర్షపాతం ఎక్కువగా ఉంటుందని అనుకుంటారే తప్ప వరదల బీభత్సం ముంచుకొస్తుందని అనుకోరు. వాతావరణ విభాగం కూడా సాధారణం కన్నా తక్కువగానే వర్షపాతం ఈశాన్య రాష్ట్రాల్లో ఉంటుందని అంచనా వేసింది. కానీ రుతుపవనాల ప్రాథమిక స్థాయి దేశంలోని మిగతా రాష్ట్రాల కన్నా ఈశాన్య రాష్ట్రాల్లోనే ఎక్కువగా కనిపించింది. ఎందుకు ఈ విధంగా జరుగుతోంది? ఏడాది పొడుగునా నీటికి కరువై, ఒక్కసారి ఈ విధంగా కుంభవృష్టి కురుస్తుండడం ఒక సవాలుగా మారింది. అయితే అక్టోబర్ నుంచి డిసెంబర్ మధ్య కాలంలో కూడా ఈశాన్య రాష్ట్రాల్లో చిన్నపాటి రుతుపవనాల వంటి వాతావరణం కనిపించింది. ఏడాది పొడుగునా ఈశాన్య రాష్ట్రాల దుర్బలత్వాన్ని అంచనా వేసి ఒక ప్రణాళికను రూపొందించడం అవసరం. చారిత్రకంగా దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఈశాన్య రాష్ట్రాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి అంతగా జరగలేదు.

భౌగోళిక పరిస్థితులు ఒక సవాలుగా నిలవడం ఒక కారణం. బాధిత రాష్ట్రాలనన్నిటినీ కలుపుకుని కేంద్రం క్రమబద్ధమైన సమీక్ష నిర్వహించాలి. ఏటేటా వరదలు, కొండచరియలు విరిగిపడడం వంటి వైపరీత్యాలతో అపార ప్రాణనష్టం జరగకుండా, అలాగే విధ్వంసం సంభవించకుండా నివారించడానికి స్థిరమైన దీర్ఘకాలిక ప్రణాళికను రూపొందించడం తప్పనిసరి. నైరుతి పవనాల ప్రభావంతో గత వారం రోజులుగా ఈశాన్య రాష్ట్రాల్లో కుండపోతగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. సిక్కి, అసోం, మణిపూర్, అరుణాచల్‌ప్రదేశ్, త్రిపుర, మిజోరాం, నాగాలాండ్, మేఘాలయల్లో కుంభవృష్టి కారణంగా ఎక్కడికక్కడ కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఇళ్లు కూలుతున్నాయి. ఈ బీభత్సానికి ఈశాన్య రాష్ట్రాల్లో దాదాపు 34 మంది ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు.


అసోంలో 10 ప్రధాన నదులు ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. 19 జిల్లాల్లోని మూడు లక్షల మంది వరదలకు బాధితులయ్యారు. త్రిపురలో అనేక జిల్లాలు భారీ వర్షాలతో దెబ్బతింటున్నాయి. ఉత్తర సిక్కింలో కొండచరియలు విరిగిపడడంతో 1500 మంది టూరిస్టులు ఇరుక్కున్నారు. మూడేళ్ల క్రితం భారీ వర్షాలకు ఈశాన్య రాష్ట్రాల్లో 125 మంది వరకు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. కొండచరియల ప్రమాదాలపై 2020 లో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధ్యయనం నిర్వహించింది. దేశం లోని 16 రాష్ట్రాలు, హిమాలయ రీజియన్‌లోని రెండు కేంద్ర పాలిత ప్రాంతా లు, ఈశాన్యంలోని హిమాలయ పర్వత దిగువ భాగాలు, పశ్చిమ కనుమలు, ఇవన్నీ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలుగా అధ్యయనం గుర్తించింది. రోడ్లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు, ఒక ప్రణాళిక లేకుండా సాగించే కొండ క్వారీ పనులు ఇవన్నీ కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతున్నాయని అధ్యయనం హెచ్చరించింది. అలాగే కొండచరియలు విరిగిపడడానికి 51 శాతం అనువైన ప్రాంతం ఉత్తరాఖండ్ అని వాడియా ఇన్‌స్టిట్యూట్ అధ్యయనంలో తేలింది. ప్రపంచంలోనే భూకంపాలు సంభవించే ఆరో ప్రాంతంగా ఈశాన్య ప్రాంతం ఉంటోంది.

ఈ ప్రాంతాల్లో ఆరు నెలలపాటు భారీగా వర్షాలు కురుస్తుంటాయి. ఈ నేపథ్యంలో కొండచరియల ముప్పు తప్పించడానికి నిర్మాణాత్మక ఇంజినీరింగ్ పనులు చేపట్టడం అవసరమని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సూచిస్తోంది. నేల స్వభావం పరిశీలించకుండా, పోడు వ్యవసాయం వంటివి నివారించకుండా కొండచరియల ముప్పును తప్పించే మార్గాలు అన్వేషించకుండా ఎలాంటి అభివృద్ధి నిర్మాణాలు చేపట్టినా, ప్రమాదమేనని భౌగోళిక సాంకేతిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. హిమాలయ పర్వత ప్రాంతాల్లో ప్రాజెక్టుల నిర్మాణాలతో అత్యధిక సంఖ్యలో చెట్లను కూల్చివేస్తున్నారు. 2015 నుంచి 2018 మధ్య కాలంలో 10.76 మిలియన్ చెట్లను కూల్చివేశారు. కొండలను తొలిచి సొరంగాలు నిర్మిస్తున్నారు. దీంతో నేల దృఢత్వం దెబ్బతిని కొండచరియలు విరిగిపడుతున్నాయి.

ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు కొన్ని వేల మంది ప్రాణాలు మట్టిలో మట్టై పోయినప్పుడు లబోదిబోమనడం, నష్టం ఎంతవరకు జరిగిందో సమీక్షించడం తప్ప ఈ విధ్వంసానికి దారి తీసే కారణాలేమిటో, వాటిని ఎలా నివారించగలమో అన్న దిశలో ప్రభుత్వాలు ప్రయత్నించడం లేదు. ప్రకృతి పరంగా కొన్ని ప్రమాదాలు జరుగుతుండగా, మానవ బాధ్యతారాహిత్య చర్యల వల్ల అంతకన్నా ఎక్కువగానే నష్టం జరుగుతోంది. వీటిని అడ్డుకోవడానికి సరైన ప్రణాళికలు అమలు కావడం లేదు. ఈశాన్య రాష్ట్రాల్లో పెరుగుతున్న జనాభాకు తగినట్టు మౌలిక సదుపాయాల అభివృద్ధి జరగకపోవడం ప్రధాన లోపం. సౌకర్యాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య నెలకొన్న సంక్లిష్టతపై కూడా చర్చలు జరుగుతున్నాయి. ఈ రాష్ట్రాల్లో శాస్త్రీయ విశ్లేషణ అనుసరించి నిర్మాణాలు చేపట్టడం అవసరం.

# ఏపీలో యోగాంధ్ర 2025లో
# ప్రజల భాగస్వామ్యంపై ప్రధాని మోదీ స్పందన

- ఏపీలో యోగాంధ్ర కార్యక్రమాలపై మోదీ ప్రశంశ
- చిత్తూరు జిల్లా పులిగుండు ట్విన్ హిల్స్‌లో యోగాంధ్ర 2025
- ఫోటోలను ఎక్స్‌లో షేర్ చేసిన కేంద్ర మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్
- కేంద్ర మంత్రి ట్వీట్ ను రీపోస్టు చేసిన ప్రధాని మోదీ



**అమరావతి జూన్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగాంధ్ర 2025 కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న విషయం విదితమే. రాష్ట్రవ్యాప్తంగా యోగా కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. యోగాంధ్రలో భాగంగా నిత్యం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు భాగస్వాములవుతున్నారు. యోగాంధ్రలో భాగంగా చిత్తూరు సమీపంలోని పులిగుండు ట్విన్ హిల్స్‌లో దాదాపు రెండు వేల మందికి పైగా ఔత్సాహికులు పాల్గొన్నారు. వీరు యోగాసనాలు వేస్తున్న ఫోటోలను కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో షేర్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ ట్వీట్‌ను రీ-పోస్ట్ చేస్తూ.. ఆంధ్రప్రదేశ్‌లో యోగా దినోత్సవంపై ప్రజల్లో ఉన్న ఉత్సాహాన్ని చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. యోగాంధ్ర 2025 పేరిట యోగాకు మరింత ప్రాచుర్యం కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు. జూన్ 21న ఏపీలో యోగా దినోత్సవం నిర్వహించేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు. ఆ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని మోదీ సూచించారు.

# ప్రజా తీర్పుతో ఏపీలో నిరంకుశ పాలనకు చరమగీతం : పవన్ కల్యాణ్

**ఎన్డీఏ కూటమి చారిత్రక విజయానికి ఏడాది పూర్తి**
**గత తప్పిదాలు సరిదిద్దుతూ, స్వర్ణాంధ్ర దిశగా పాలన**
**మోదీ, చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధికి కృషి**
**జనసైనికులు, టీడీపీ, బీజేపీ కార్యకర్తలకు పవన్ ధన్యవాదాలు**
**మరింత సమర్థవంతమైన పరిపాలన అందిస్తామని పవన్ కల్యాణ్ హామీ**

**అమరావతి జూన్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి చారిత్రక విజయం సాధించి నేటికి ఏడాది పూర్తయిందని, ఈ ప్రజా తీర్పు ప్రజా చైతన్యానికి, ప్రజాస్వామ్య పరిరక్షణకు నిదర్శనమని జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. 2024 జూన్ 4వ తేదీ భారత రాజకీయ చరిత్రలో ఒక ముఖ్యమైన రోజుగా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు పవన్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఐదేళ్ల అరాచక పాలనను అంతమొందించి, నిరంకుశ పోకడలను ప్రజలు తమ ఓటు హక్కుతో తిప్పికొట్టి, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు మార్గం సుగమం చేసిన రోజని ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ ఓ ప్రకటన విడుదల చేశారు. "దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృఢమైన నాయకత్వం, నాలుగున్నర దశాబ్దాల రాజకీయ అనుభవం కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గనిర్దేశంలో, అలాగే దశాబ్ద కాలంగా ఎన్నో పోరాటాలు చేసి, దాడులను ఎదుర్కొని నిలబడిన జనసైనికులు, వీరమహిళల స్ఫూర్తి, వ్యవస్థలో మార్పు తీసుకురావాలన్న జనసేన పార్టీ సంకల్పానికి ప్రజలు అండగా నిలిచి చారిత్రక విజయాన్ని అందించారు" అని తెలిపారు. ఎన్డీయే కూటమి చారిత్రక విజయానికి, జనసేన పార్టీ 100 శాతం స్ట్రైక్ రేట్‌తో సాధించిన విజయానికి ఏడాది పూర్తయిందని సంతోషం వెలిబుచ్చారు.



ప్రజలు ఇచ్చిన తీర్పును బాధ్యతగా స్వీకరించామని, గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దుకుంటూ, భావి తరాలకు బంగారు భవిష్యత్తును అందించేలా కృషి చేస్తామని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో మరింత సమర్థవంతమైన పరిపాలన అందిస్తామని, సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా మరింత బాధ్యతతో పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ చారిత్రక విజయంలో కీలక పాత్ర పోషించిన జనసైనికులకు, వీరమహిళలకు, తెలుగుదేశం, బీజేపీ కార్యకర్తలకు, మూడు పార్టీల నాయకులకు పవన్ కల్యాణ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అందరి సమష్టి కృషితోనే ఈ విజయం సాధ్యమైందని ఆయన కొనియాడారు.

# రెండు దశలలో.. కులగణన
## మోదీ కేబినేట్ గ్రీన్ సిగ్నల్

కుల గణనను పారదర్శక పద్ధతిలో నిర్వహిస్తామని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. అయితే, దేశవ్యాప్తంగా కుల గణన నిర్వహించాలనే డిమాండ్‌ను కాంగ్రెస్, ఇండియా కూటమితో పాటు పలు ప్రాంతీయ పార్టీలు డిమాండ్ చేశాయి. ఇటీవల, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటకలు కుల గణన సర్వేను నిర్వహించాయి. అయితే, కర్ణాటకలో ఈ సర్వేపై వొక్కలిగ,లింగాయత్ వర్గాలు అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. ఈ సర్వేలో న్యాయమైన ప్రాతినిధ్యం లేదని వారు ఆరోపించారు. అయితే, వాస్తవానికి ఏప్రిల్ 2020లో ప్రారంభం కావాల్సిన జాతీయ జనాభా గణన కరోనా మహమ్మారి కారణంగా వాయిదా పడింది. అప్పుడు ఈ జనగణన సర్వే చేసి ఉంటే, తుది నివేదిక 2021 నాటికి వెలువడేది.

## బొత్స సత్యనారాయణ

గడుస్తుండటంతో.. ఇచ్చిన హామీలను నెరవేర్చనందుకు.. వెన్నుపోటు రోజుగా పోలుస్తూ.. వైసీపీ నేతలు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేస్తున్నారు. ఇందులో భాగంగా విజయనగరం జిల్లా చీపురుపల్లిలో వైసీసీ నేతలతో కలిసి ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే అధిక ఉష్ణోగ్రతలు ఉండటంతో అస్వస్థతకు గురైన ఎమ్మెల్సీ మాట్లాడుతుండగానే కుప్పకూలిపోయాడు. దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అయితే ప్రస్తుతం బొత్స సత్యనారాయణ ఆరోగ్యం ఎలా ఉందానే దానిపై ఎటువంటి సమాచారం అందుబాటులోకి రాలేదు. దీంతో పార్టీ శ్రేణులు ఆందోళన చెందుతున్నారు.

# జులై 21 నుంచి
# పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

వర్షాకాల సమావేశాల్లో విధానపరమైన అంశాలు, పెండింగ్‌లో ఉన్న చట్టాలు, రాజకీయ పరిణామాలపై చర్చలు జరిగే అవకాశం ఉంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌పై భారతప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. అయితే ఈ పరిణామాలపై చర్చించేందుకు ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్.. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసింది. కానీ అందుకు కేంద్రం అంగీకరించలేదు. దీంతో ఈ అంశాలపై కేంద్రాన్ని ప్రతిపక్షం నిలదీసేందుకు సన్నద్ధమవుతోంది. అయితే అన్ని విషయాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కిరణ్ రిజిజు తెలిపారు. ఇదిలా ఉంటే ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులు సభలోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతేకాకుండా పాకిస్థాన్‌తో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రక్షణ రంగం కోసం సప్లిమెంటరీ బడ్జెట్‌ను కూడా ప్రవేశపెట్టాలని కేంద్రం భావిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. భారీగా బడ్జెను రెట్టింపు చేసి రక్షణ రంగాన్ని మరింత ప్రోత్సహించాలని కేంద్రం అలోచిస్తునట్లు సమాచారం

# టైగర్ జోన్ ఏర్పాటుకు.. ఉత్తర్వులు జారీ..

తీసుకుంది. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దుల ఆవాసంగా ఉన్న ప్రధానమైన పెద్ద పులుల కారిడార్ ను కన్జర్వేషన్ రిజర్వుగా గుర్తిస్తూ ప్రభుత్వం జీవో నెంబర్ 49 జారీ చేసింది. కొమరం భీం జిల్లాలోని ఈ రెండు అటవీ డివిజన్ లు ఇప్పటివరకు కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలోనే కొనసాగుతోంది. తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దుల్లోని కొమరం భీమ్ జిల్లాలోని ఈ రెండు డివిజన్ల అటవీ విస్తీర్ణం పరిధి 1,49,288.88 హెక్టార్లుగా విస్తరించి ఉంది. కొత్తగా ప్రభుత్వం ఆమోదించిన కన్జర్వేషన్ రిజర్వ్ అటవీ ప్రాంతం 1492.88 చదరపు హెక్టార్ల పరిధి గా విస్తరించింది. 78 రిజర్వ్ ఫారెస్ట్ బ్లాకు లుగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

**పెద్ద పులుల ఆవాసానికి అనువైన స్థలంగా..**

పెద్దపులుల ఆవాసానికి అనువైన కాగజ్ నగర్ డివిజన్ లోని కదంబ, బెజ్జూర్, గార్లపెట్ ముఖ్యమైన కేంద్రాలుగా గుర్తించారు. కన్జర్వేషన్ రిజర్వ్ గా ప్రభుత్వం గుర్తించడంతో ఆసిఫాబాద్ డివిజన్ లోని ఆసిఫాబాద్, తీర్యాని, రెబ్బెన, కెరమెరి అటవీ రేంజ్ పరిధి, కాగజ్ నగర్ డివిజన్ లోని కాగజ్ నగర్, సిర్పూర్ టి, బెజ్జూర్, పెంచికల్పేట్, కార్జెల్లి రేంజ్ పరిధిలో పులులు వన్యప్రాణుల సంరక్షణకు ఇక పకడ్బందీ చర్యలు చేపట్టనున్నారు.

**మూడు రాష్ట్రాల సరిహద్దులకు టైగర్ రిజర్వ్ విస్తరణ**

కొమురం భీం జిల్లాలోని రెండు డివిజన్ లు టైగర్ రిజర్వు కన్జర్వేషన్ పరిధిలోకి రావడంతో మహారాష్ట్ర చంద్రపూర్ జిల్లాలోని తడోబా, అందేరి, ఇంద్రావతి, ఛత్తీస్‌గఢ్ టైగర్ జోన్ కారిడార్ మరింత వైశాల్యంతో విస్తరించనుంది. మూడు రాష్ట్రాల సరిహద్దులను అనుసంధానం చేస్తూ పెద్దపులలో సంరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు.

**ఏజెన్సీలో ఆంక్షలు కఠినతరం**

ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో ఇప్పటికే ఆంక్షలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తుండగా, కొముురం భీం టైగర్ కన్జర్వేషన్ ఏర్పాటు వల్ల వందలాది పల్లెల్లో, అటవీ శివారు గూడెల్లో భయభ్రాంతులకు గురవుతున్నారు. అడవుల్లోకి వెళ్లకుండా నిషేధిస్తూ అటవీశాఖ ఆంక్షలు విధించే అవకాశం ఏర్పడింది. పంటచేలకు, వంట సరుకు కోసం అడవికి వెళ్లాలన్నా అధికారుల అనుమతి తప్పనిసరిగా మారింది. పంట చేనుకు కంచె వేసినా, పూరిగుడిసెకు పొరక తెచ్చినా ఇబ్బందులు తప్పవని ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటికే వన్యప్రాణులను హత మారుస్తున్నారని, పంట చేనుకు కంచి ఏర్పాటు చేస్తున్నారని, పోడు భూముల్లో సాగు చేస్తున్నారని అటవీ సిబ్బంది వేధింపులకు గురి చేయడమే గాక కేసులు నమోదు చేస్తున్నట్టు ఈ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల పరిధిలో మానవ రాకపోకలు, సంబంధాలపై ఆంక్షలు విధించి గ్రామాలను కూడా తరలించే అవకాశం లేకపోలేదని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం వన్యప్రాణుల భద్రత సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన కన్జర్వేషన్ రిజర్వ్ ఉత్తర్వులను విరమించుకోవాలని, అటవీ ప్రాంత ప్రజలపై ఆంక్షలు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# చంద్రబాబుతో ఆస్ట్రేలియన్ కాన్సుల్ నరల్ భేటీ

అయ్యారు. ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీలు, సెమీ కండక్టర్లు నైపుణ్యాభివృద్ధి రంగాల్లో విస్తృత సహకారంపై ఈ సందర్భంగా చర్చించారు. ఏపీని ఎలక్ట్రికల్ హబ్ గా తీర్చి దిద్దుతున్నామని, అలాగే టూరిజంపై ప్రత్యక శ్రద్ధపెడుతున్నామని చంద్రబాబు వివరించారు. ఏపీకి పెట్టుబడి అవకాశాలను గుర్తించడం ద్వారా కొత్త ఆర్థిక రోడ్ మ్యాప్, అభివృద్ధి ప్రణాళికలపై చర్చించామని చంద్రబాబు వెల్లడించారు.

# జూన్ 4 రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన రోజు..

నేతలకు అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. "జూన్ 4....ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన రోజు... ప్రజా విప్లవానికి నియంత పాలకులు కొట్టుకుపోయిన రోజు... అధికారం పేరుతో ఊరేగిన ఉన్మాదాన్ని ప్రజలు తరిమికొట్టిన రోజు... సైకో పాలనకు అంతం పలికి... ప్రతి పౌరుడూ స్వేచ్ఛ, ప్రశాంతత పొందిన రోజు... ఉద్యమంలా ఓట్లేసి తిరిగి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన రోజు... ప్రభుత్వ ఉగ్రవాదంతో గాయపడ్డ రాష్ట్రాన్ని కూటమి చేతిలో పెట్టి సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు నాంది పలికిన రోజు... పసుపు సైనికుల పోరాటాలు, జనసైనికుల ఉద్యమాలు, కమలనాథుల మద్దతుతో రాష్ట్రం గెలిచిన రోజు.... ఏడాది క్రితం ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతగా భావించి ప్రతి రోజూ పనిచేస్తున్నాం. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేందుకు ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేసేందుకు పాలనను గాడిన పెట్టి, సంక్షేమాన్ని అందిస్తూ... అభివృద్ధి పట్టాలెక్కించాం. రాష్ట్ర దశ దిశను మార్చేందుకు ఇచ్చిన ఏకపక్ష తీర్పుకు ఏడాది పూర్తయిన సందర్భంగా నాటి విజయాన్ని గుర్తుచేసుకుంటూ ప్రజలకు శిరసు వంచి నమస్కారాలు తెలియజేస్తున్నాను. వచ్చే 4 ఏళ్లలో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని మాట ఇస్తున్నాం. విధ్వంస పాలకులపై రాజీలేని పోరాటంతో కూటమి విజయానికి నాంది పలికిన తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల కార్యకర్తలకు, నాయకులకు అభినందనలు, ధన్యవాదాలు. జై ఆంధ్రప్రదేశ్.. జై జై ఆంధ్రప్రదేశ్!" అంటూ చంద్రబాబు తన 'ఎక్స్' పోస్టులో రాసుకొచ్చారు.

## సభలో మాట్లాడుతూ కుప్పకూలిన

# జగన్ రాక్షస పాలనపై సమర శంఖంలా యువగళం

సచివాలయంలో పుస్తక ప్రతిని పవన్ తో పాటు, ఇతర మంత్రులకు లోకేష్ అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... నాటి రాక్షస పాలనపై ప్రజలను చైతన్యవంతం చేయడంలో యువగళం పాదయాత్ర సఫలీకృత మైందన్నారు. ఆనాటి అనుభవాలను కళ్ళకి కట్టినట్లుగా పుస్తక రూపంలో తేవడంపై లోకేష్ ను ప్రశంసించారు. ఈ రోజుకి అరాచక పాలన అంతమై ఏడాది పూర్తయిందని, గత ప్రభుత్వ పాలన పీడకలను ఇప్పటికి జనం మర్చిపోలేదన్నారు. యువగళం పాదయాత్ర నాటి అనుభవాలను ఈ సందర్భంగా యువనేత లోకేష్... పవన్ కళ్యాణ్ తో పంచుకున్నారు.

# రెండో ప్రపంచ యుద్ధం నాటి బాంబులు..

- జర్మనీలోని కొలోన్‌లో రెండో ప్రపంచ యుద్ధం నాటి మూడు బాంబులు లభ్యం
- 20 వేల మందికి పైగా ప్రజల సురక్షిత ప్రాంతాలకు తరలింపు
- ఒక్కోటి 1000 కిలోల బరువున్న రెండు బాంబులు, 500 కిలోల మరో బాంబు గుర్తింపు
- ఇవి అమెరికా తయారు చేసినవిగా అధికారుల అనుమానం
- బాంబుల నిర్వీర్యానికి ప్రత్యేక బృందాల తీవ్ర ప్రయత్నాలు
- సమీప ప్రాంతంలో కిలోమీటరు వరకు డేంజర్ జోన్ ప్రకటన



**జర్మనీలోని కొలోన్ నగరంలో రెండవ ప్రపంచ యుద్ధ నాటి మూడు శక్తివంతమైన బాంబులు బయటపడ్డాయి. దీంతో అప్రమత్తమైన స్థానిక యంత్రాంగం, బాంబులు కనుగొన్న ప్రాంతానికి సమీపంలో నివసిస్తున్న సుమారు 20 వేల మందికి పైగా పౌరులను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించింది. బాధితుల కోసం నగరం వెలుపల ఉన్న ప్రార్థనాలయాలు, క్రీడా మైదానాల్లో తాత్కాలిక ఆశ్రయ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.**

సోమవారం ఈ మూడు బాంబులను గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. ఇవి రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో అమెరికా సేనలు జర్మనీపై ప్రయోగించినవిగా భావిస్తున్నారు. వీటిలో రెండు బాంబులు ఒక్కొక్కటి వెయ్యి కిలోల బరువు ఉండగా, మూడవది 500 కిలోల బరువున్నట్లు గుర్తించామని వారు వివరించారు. ప్రస్తుతం ప్రత్యేక నిపుణుల బృందాలు ఈ బాంబులను అత్యంత జాగ్రత్తగా నిర్వీర్యం చేసే పనుల్లో నిమగ్నమయ్యాయి.

ముందు జాగ్రత్త చర్యగా, బాంబులు దొరికిన ప్రాంతానికి కిలోమీటరు పరిధి వరకు ప్రమాదకర ప్రాంతంగా ప్రకటించారు. ఒకవేళ ఈ బాంబులు ప్రమాదవశాత్తూ పేలితే, కిలోమీటర్ల దూరం వరకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొలోన్ నగరవ్యాప్తంగా అంబులెన్సులు, భద్రతా దళాలను పెద్ద ఎత్తున మోహరించారు. నగరానికి వచ్చే కొన్ని రవాణా మార్గాలను కూడా తాత్కాలికంగా మూసివేశారు. రెండవ ప్రపంచ యుద్ధం 1939లో పోలాండ్‌పై జర్మనీ దండయాత్రతో ప్రారంభమైంది. ఆ సమయంలో హిట్లర్ నేతృత్వంలోని నాజీ బలగాలను నిలువరించేందుకు అమెరికా, బ్రిటన్ వంటి మిత్రరాజ్యాల దళాలు జర్మనీ నగరాలపై వేల సంఖ్యలో బాంబులు కురిపించాయి. అప్పట్లో పేలకుండా భూమిలో ఉండిపోయిన అనేక బాంబులు ఇప్పటికీ జర్మనీలోని వివిధ ప్రాంతాల్లో తరచూ బయటపడుతూనే ఉన్నాయి.

అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, 2017లో ఫ్రాంక్‌ఫర్ట్ నగరంలో 1.4 టన్నుల బరువున్న భారీ బాంబు ఒకటి లభ్యమైంది. ఈ ఏడాది (2024) లోనే ఇప్పటివరకు 31 బాంబులను కనుగొన్నట్లు తెలిపారు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో జర్మన్ నగరాలపై సుమారు 15 లక్షల బాంబులు వేశారని, వాటిలో దాదాపు 20 శాతం బాంబులు పేలకుండా మిగిలిపోయాయని అంచనా. ఈ పేలని బాంబులు ఇప్పటికీ ప్రజలకు ముప్పుగా పరిణమిస్తున్నాయి.





## పహల్గామ్ దాడికి ప్రతీకారంగా
# భారత్ 'ఆపరేషన్ సిందూర్'

- పాకిస్థాన్‌కు చెందిన ఆరు యుద్ధ విమానాలు, రెండు నిఘా విమానాలు ధ్వంసం
- పదికి పైగా సాయుధ డ్రోన్లు, సీ-130 రవాణా విమానం నేలమట్టం
- పాక్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి భారత వైమానిక దాడులు, కీలక స్థావరాలు టార్గెట్

జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో పాకిస్థాన్ భారీ మూల్యం చెల్లించుకుంది. ఈ దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనకు భారత్ తీవ్రంగా స్పందించింది. మే నెల ఆరంభంలో జరిగిన ఈ సైనిక చర్యలో పాకిస్థాన్ వైమానిక దళానికి (పీఏఎఫ్) చెందిన ఆరు యుద్ధ విమానాలు, రెండు అత్యంత కీలకమైన నిఘా విమానాలు, పదికి పైగా సాయుధ డ్రోన్లు, ఒక సీ-130 హెర్క్యులస్ రవాణా విమానం ధ్వంసమైనట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. సైనిక ఘర్షణ అనంతరం జరిపిన విశ్లేషణలో పాకిస్థాన్ వైమానిక, భూతల సైనిక ఆస్తులకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు స్పష్టమైంది. భారత వైమానిక దళం జరిపిన ఎదురుదాడుల్లో ఈ ఆరు పీఏఎఫ్ యుద్ధ విమానాలు గాల్లోనే నేలకూలాయి. పాకిస్థానీ పంజాబ్, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) ప్రాంతాల్లో ఈ ఘర్షణలు చోటుచేసుకున్నాయి. రాడార్ ట్రాకింగ్, భారత భూస్థిత క్షిపణి వ్యవస్థలు, గగనతల ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు నమోదు చేసిన థర్మల్ సిగ్నేచర్ల ద్వారా ఈ విమానాల విధ్వంసాన్ని ధ్రువీకరించినట్టు సమాచారం. దాడుల అనంతరం ఈ విమానాలు ట్రాకింగ్ గ్రిడ్ల నుంచి అదృశ్యమైనట్లు ఈ వర్గాలు పేర్కొన్నాయి.

## ముఖ్య నేతలకు యువగళం బుక్‌ను అందిస్తున్న లోకేష్


















# మహారాష్ట్ర రాజకీయాల మెలోడ్రామా...

**మహారాష్ట్రలో గత మూడేళ్ల నుండి వాయిదాపడిన 29 మున్సిపల్ కార్పొరేషన్, 257 నగర పురపాలక, ఇతర స్థానిక పంచాయతీ ఎన్నికలను రాబోయే నాలుగు నెలల్లో పూర్తి చేయాల్సిందిగా 2025 మే 6న సుప్రీంకోర్టు రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. అంతే, ప్రాంతీయ పార్టీలు... ముఖ్యంగా, ఉభయ శివసేన, నేషనలిస్ట్ కాంగ్రెస్ (ఎన్సీపీ) పార్టీలు వారి వారి కార్యకర్తలను ఏకతాటిపై తెచ్చే ప్రయత్నంలో ఉన్నాయి. మినీ అసెంబ్లీ ఎన్నికలుగా పేర్కొనే ఈ ఎన్నికల జయాపజయాలు జాతీయ విషయాలపై కాకుండా, స్థానిక సమస్యలపైనే ఆధారపడుతుంటాయి.**



ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఉద్ధవ్ థాకరే శివసేనకు... పుణె మునిసిపల్ కార్పొరేషన్, దగ్గర్లో ఉన్న పింప్రీ చించ్వాడ్ మున్సిపల్ కార్పొరేషన్, శరద్ పవార్ ఎన్సీపీ పార్టీలకు భాలే ఖిల్లా(కంచుకోట)గా చెప్పుకుంటారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఈ పార్టీలు ఇక్కడ పట్టు కోల్పోవటంతో, తిరిగి వారి ఉనికిని క్రియేట్ చేయటానికి సీనియర్ పవార్, ఉద్ధవ్ థాకరే క్షేత్ర స్థాయి ఎన్నికల విజయం కోసం పావులు కదుపుతున్నారు.

227 కార్పొరేటర్లు ఉన్న ముంబై మున్సిపల్ కార్పొరేషన్, దేశంలోనే అతిపెద్ద, అతి పురాతన (1889) ప్రజా ప్రతినిధుల సంస్థ. డెబ్భై నాలుగు వేల కోట్ల రెవెన్యూ బడ్జెట్‌తో, గత ముప్పై సంవత్సరాల నుండి గ్రేటర్ ముంబై కార్పొరేషన్ శివసేన ఆధీనంలో ఉంది. 2017 ఎన్నికల్లో 84 సీట్లు సాధించింది శివసేన. అప్పట్లో జరిగిన పోటా పోటీ ఎన్నికలో బీజేపీ 82 సీట్లు గెలిచి, కేవలం రెండు సీట్లు మాత్రమే శివసేనకు వెనుకంజలో ఉంది.

కానీ, 2022లో పార్టీ చీలికతో 42 మంది సేన కార్పొరేటర్లు ఇప్పుడు ఏక్‌నాథ్ షిండే వర్గంలోకెళ్ళిపోయారు. కార్పొరేషన్ ఎన్నికలు సమీపించటంతో మాజీ కార్పొరేటర్లు కూడా కొందరు ఉద్ధవ్ పార్టీకి తిలోదకాలు ఇచ్చారు. అయినా, మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన 20 మంది ఉద్ధవ్ శివసేన ఎమ్మెల్యేలలో ముంబై సిటీకి చెందినవారు 10 మంది! రాబోయే కార్పొరేషన్ ఎన్నికలకు ఇది వారికి ఒక విధంగా ఆశా కిరణమే అనొచ్చు.

రాజ్ థాకరే ప్రాతినిధ్యం వహిస్తున్న మహారాష్ట్ర నవ నిర్మాణ సేన (ఎంఎన్ఎస్) ఇప్పటివరకూ, ఉద్ధవ్ శివసేనకు ఓట్ కట్టర్ గానే నష్టం చేకూర్చింది. సందర్భోచితంగా స్థానిక బీజేపీ నేతలు, రాజ్ థాకరే పార్టీని తమకు అనుకూలంగా వాడుకుంటారు. ఉద్ధవ్, రాజ్ కలిసి ఎన్నికల బరిలో దిగితే ఇరు పార్టీలకు కలసి వస్తుంది అని రాజకీయ విశ్లేషకులే కాక, పార్టీ కార్యకర్తలు సైతం తరచుగా చెపుతుంటారు. కానీ, అది ఇంత వరకూ జరగ లేదు.

2024 డిసెంబరులో రాష్ట్ర ముఖ్య మంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం చేయగానే, ప్రతిపక్షంలో ఉన్న ఉద్ధవ్ థాకరే వెళ్ళి ఆయనను కలవటం, మహాయుతి భాగస్వామి షిండే వర్గంలో కలకలం సృష్టించిందిబీ 'టిట్ ఫర్ టాట్' అన్నట్టు శివసేన (షిండే) నేత, ఉపముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే, రాజ్ సాహెబ్ ఇంటికెళ్ళి ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఇదంతా గమనిస్తే, ప్రస్తుతం ఇక్కడి రాజకీయాల్లో 'దోస్తీ దుష్మనీ'కి నిర్వచనమే తెలియటం లేదు. ఇక, మొన్న జరిగిన మరాఠీ సినీ కార్యక్రమంలో ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు ఎం.ఎన్.ఎస్. నేత రాజ్ థాకరే, 'మహారాష్ట్ర సంక్షేమం కోసం తన పార్టీ ఉద్ధవ్ శివసేనకు మద్దతివ్వటానికి సిద్ధమే' అని అన్నారు. మరుసటి రోజు ముంబై నగర వీధుల్లో, థాక్రే బ్రదర్స్ 'మహారాష్ట్ర హిత్' కోసం ఒక్కటవ్వాలి అని శివసేన పోస్టర్లు వెలిశాయి. ఇక బాబాయి, అబ్బాయిల (ఎన్సీపీ పార్టీల) విషయానికి వస్తే, 'రాబోయే స్థానిక ఎన్నికల్లో అజిత్ పవార్ వర్గం, మీ పార్టీతో చేతులు కలుపుతుందా?' అన్న విలేఖరి ప్రశ్నకు శరద్ పవార్, 'మున్ముందు ఈ రెండు పార్టీలు విలీనం అయినా ఆశ్చర్యం లేదు' అంటూ తన పార్టీ నేతలను కూడా విస్మయంలో ముంచారు.

2019 నుండి మహారాష్ట్ర రాజకీయాలు చిత్ర విచిత్రంగా మలుపులు తిరుగుతూనే ఉన్నాయి. భాజపాతో 30 ఏళ్ల సంబంధం తెగతెంపులు చేసుకుని ఉద్ధవ్ థాకరే కాంగ్రెస్ ఎన్సీపీలతో మైత్రి కుదుర్చుకుని ముఖ్యమంత్రి కావటంబీ తర్వాత, 2022 జూన్‌లో ఏక్‌నాథ్ షిండే 52 మంది శివసేన ఎమ్మెల్యేలతో ఉద్ధవ్‌ను పదవీచ్యుతుణ్ణి చేసి భాజపా సహాయంతో సీఎం కావటంబీ మరో సంవత్సరం గడిచాక (2023 జూలై) అజిత్ దాదా, 43 ఎన్సీపీ ఎమ్మెల్యేలను తీసుకెళ్ళి, భాజపా కనుచలువతో ఉపముఖ్యమంత్రి కావటంతో మహారాష్ట్ర రాజకీయ రంగస్థలంలో మెలోడ్రామా చోటు చేసుకుంది.

రాష్ట్ర స్థాయి నేతలకు అతీతంగా, గ్రామ, జిల్లా, నగర స్థాయిలో అధికారం కోసం ఉబలాటపడే నాయకులు మాత్రం ముంబైలోని వారి అగ్ర నాయకుల ఫర్మాన్ పట్టించుకోదలచుకో లేదు. శివసేన, ఎన్సీపీ రెండూ రెండు వర్గాలుగా విడిపోయినప్పటికీ, క్షేత్ర స్థాయిలో ఈ పార్టీల నాయకులు, వాలంటీర్లు వారికి తోచిన రీతిలో సమీకరణలు చేసుకుంటున్నారు. అయితే స్థానిక నాయకులను తమ 'గ్రిప్'లో ఉంచుకోవాలనే ప్రయత్నమే పవార్, థాకరే పార్టీలు చెప్పే మెర్జర్ ధోరణి రహస్యం.






తెలుగురాష్ట్రం దినపత్రిక
https://epaper.teluguraastram.com
గురువారం 05 జూన్ 2025

# ఎస్పై పవన్ కుమార్‌ని అభినందించిన ఎస్పీ



**పోలవరం, జూన్ 4(తెలుగు రాష్ట్రం విలేకరి):** పోలవరం పంచాయతీ జగన్నాధపేటలో మే13న జరిగిన ఇంటి చోరీ కేసులో నిందితులను చాకచక్యంగా తక్కువ కాలవ్యవధిలో పట్టుకుని చోరీ సొత్తు రికవరీ చేసిన పోలవరం పోలీసులను బుధవారం జిల్లా ఎస్పీ అభినందించారు. 22.12 లక్షల బంగారం, 2.71లక్షల వెండి వస్తువులు, 7 లక్షల నగదు మొత్తం 31,83,588 లక్షల సొత్తు రికవరీ చేయడం, నిందితుడు ఉసురుమర్తి గంగాజలాన్ని చాకచక్యంగా పట్టుకోవడం, జిల్లా ఎస్పీ అభినందనలు పొందడం పట్ల గ్రామస్థులు, పలువురు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేసి సిఐ బాలసురేష్ బాబు, ఎస్ఐ పవనకుమార్ ను ప్రత్యేకంగా అభినందించారు.

# కేసులపై అప్పీలు జీవో ఉపసంహరణ పట్ల హర్షం

## - కాపు జేఏసీ నాయకుడు ఆకుల రామకృష్ణ



**రావులపాలెం, జూన్ 4, (తెలుగు రాష్ట్రం విలేకరి):** కాపు రిజర్వేషన్ పోరాటంలో భాగంగా 2021లో తునిలో జరిగిన రైలు దగ్ధం కేసులో తనతో పాటు 42 మందిపై రైల్వే శాఖ పెట్టిన కేసుపై అప్పీలు చేస్తూ జారీ చేసిన జీవోను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవడం పట్ల కాపు జేఏసీ నాయకుడు ఆకుల రామకృష్ణ హర్షం వ్యక్తం చేసారు. ఈ విషయంలో తక్షణం స్పందించి జీవో జారీ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం కాపు కళ్యాణ మండపంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2021లో తమపై రైల్వే శాఖ పెట్టిన కేసుకు సంబంధించి పలు మార్లు కోర్టు వాయిదాలకు హాజరయ్యామని అయితే ఆ ఘటనలో తమపై పెట్టిన అభియోగాలు నిరూపితం కాలేదన్నారు. ఎవరో అరాచక శక్తులు చేసిన పనికి ఉద్యమ నాయకులపై కేసులు పెట్టడం సరికాదని ఆనాడు కేసు కొట్టివేసారన్నారు. తాజాగా కూటమి ప్రభుత్వం ఈ కేసులపై హైకోర్టులో తిరిగి అప్పీలుకి వెళ్ళినట్టు తెలియడంతో కాపు సామాజిక వర్గంలో ఆందోళన వ్యక్తం అయ్యిందన్నారు. దీంతో తామంతా కాపు సామాజిక వర్గానికి చెందిన మంత్రులు కందుల దుర్గేష్, నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యేలు బండారు సత్యానందరావు, నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ తదితరుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లామని చెప్పారు. వారు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లడంతో అప్పీలు చేయాలని జారీ చేసిన జీవో నెంబర్ 852 ను మంగళవారం మధ్యాహ్నం ఉపసంహరించుకుని సున్నితమైన ఈ అంశంలో అప్పీలుకు వెళ్ళే ఆలోచన లేదని పేర్కొంటూ 869 జీవో జారీ చేశారన్నారు. దీనికి కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్, పురందేశ్వరి వంటి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాపులకు 5 శాతం ఈ.డబ్ల్యూ.సి రిజర్వేషన్లు ఇచ్చి అమలు చేయాలని జీవో జారీ చేసారన్నారు. అయితే తదనంతరం వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఐదు శాతం రిజర్వేషన్లు కాపులకు అమలు చేసేది లేదని హైకోర్టుకు నివేదించారని గుర్తు చేసారు. ఆనాడు కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాలు పోరాడి సాధించుకున్న రిజర్వేషన్ల ఫలాలు అందకుండా చేసిన వైసీపీ నాయకులు నేడు ఈ కేసుల అంశంపై రాద్ధాంతం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కాపు రిజర్వేషన్లు, కార్పొరేషన్లు, రుణాలు, విదేశీ విద్య తదితర అంశాల్లో గత వైసీపీ ప్రభుత్వం ఏ విధంగా వ్యవహరించిందో నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో కాపు సంఘం అధ్యక్షుడు నందం వీర వెంకట సత్యనారాయణ, జక్కంపూడి వెంకటస్వామి, ఆకుల భీమేశ్వరరావు, నందం సూరిబాబు, నందం కాశీ, రాచకొండ సతీష్, సాధనాల సత్యనారాయణ, విళ్ళ రాము, అమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ మెంబర్ మల్లీశ్వరి కి సత్కారం




**భీమవరం, జూన్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** ప్రతిష్ఠాత్మకమైన ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ మెంబర్ గా భీమవరంకు చెందిన డా చుండూరు మల్లీశ్వరి పదవీ బాధ్యతలు చేపట్టడం గొప్ప విశేషమని ది భీమవరం గైనకాలజీ సొసైటీ అధ్యక్షులు డా సుంకర నరసవాణి, డా యిర్రింకి లక్ష్మి అన్నారు. భీమవరం స్పైస్ మ్యాజిక్ హాల్లో ది భీమవరం గైనకాలజీ సొసైటీ ఆధ్వర్యంలో అభినందన సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. డా నరసవాణి, డా లక్ష్మిమాట్లాడుతూ పదవులు బాధ్యతలను మరింత పెంచుతాయని, మల్లీశ్వరి ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ మెంబర్ గా పదవీ బాధ్యతలు చేపట్టడం మన జిల్లాకే గర్వకారణమని అన్నారు. అనంతరం డా మల్లీశ్వరి ని సత్కరించారు. కార్యక్రమంలో డా రమ్య, సీనియర్ స్త్రీల వైద్య నిపుణులు డా సుభాషిణి, డా జయకుమారి, ప్రముఖ స్త్రీల వైద్య నిపుణులు డా జె రామలక్ష్మి, డా స్వరాజ్య లక్ష్మీ, డా మేళం జగదీశ్వరీ తదితరులు పాల్గొన్నారు

# హామీలను గాలికొదిలేసి ప్రజలకు వెన్నుపోటు పొడిచిన కూటమి ప్రభుత్వం

## - వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి - రావులపాలెంలో వెన్నుపోటు దినం నిరసన




**రావులపాలెం, జూన్ 4,(తెలుగు రాష్ట్రం విలేకరి):** సూపర్ సిక్స్ పథకాల పేరుతో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలను వెన్నుపోటు పొడిచిందని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలిచి ప్రతి ఒక్క హామీ అమలు చేసేలా పోరాడుతుందని ఆ పార్టీ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలో మాజీ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిర్ల సోమసుందర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం పార్టీ కార్యాలయం వద్ద నుంచి జాతీయ రహదారి, రింగ్ రోడ్డు మీదుగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ మోసగాడైన చంద్రబాబు సంపద సృష్టిస్తానని చెప్పి తన కుమారుడు లోకేష్ కి సంపద సృష్టించుకున్నాడుగాని ఏ ఒక్క హామీని అమలు చేయలేదని ధ్వజమెత్తారు. తల్లికి వందనం ఇవ్వలేదని, తండ్రకి ఇంధనంగా మద్యం ధరలు పెంచి మరీ విక్రయాలు సాగిస్తున్నారని ఎద్దేవా చేసారు. ఉచిత బస్సు తుస్సుమందన్నారు. చంద్రబాబు మాటలు నమ్మి ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే ఈ ఏడాది కాలంలో పెన్షన్లు తప్ప ఏ ఒక్క హామీని అమలు చేయకుండా మోసం చేశారన్నారు. ధాన్యానికి గిట్టుబాటు ధర లభించకుండా ఈ ప్రభుత్వం దళారులతో చేతులు కలిపి రైతులను నట్టేట ముంచిందన్నారు. ఏభై ఏళ్ళు దాటిన బీసీలకు పెన్షన్, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామన్న హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రూ.20 లక్షల కోట్లు అప్పు ఏం చేసారన్నారు. కాపు ఉద్యమ సమయంలో నమోదైన కేసులను అమాయకులకు శిక్ష పడకూడదనే ఉద్దేశంతో జగన్ ఎత్తివేస్తే నేడు చంద్రబాబు ప్రభుత్వం ఆ కేసులను ఓపెన్ చేయాలని జీవో ఇవ్వడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఆ జీవో విషయం తనకు తెలియదని చంద్రబాబు చెప్పడం చూస్తే ప్రభుత్వం నిద్ర పోతోందా అని దుయ్యబట్టారు. కొత్తపేట నియోజకవర్గంలో కూటమి నాయకులు శాండ్, లాండ్, మైన్ మాఫియా నడుపుతున్నారని ఆరోపించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలిచి కూటమి ప్రభుత్వ మెడలు వంచి హామీలను అమలు చేసేలా పోరాడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రదర్శించిన ఒక బొమ్మను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సిఐలు శేఖర్ బాబు, విద్యాసాగర్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.







# సంవత్సర కూటమి పాలన ప్రజల ఆశలకు పునాది.

## -జగన్‌కు మింగుడుపడని అభివృద్ధి.-"వెన్నుపోటు అంటూ డ్రామాలు అవసరమా..? నిజమైన వెన్నుపోటు మీ బాబాయికే జగన్!"-టిడిపి నేతల ధ్వజం








**రావులపాలెం, జూన్ 4, (తెలుగు రాష్ట్రం విలేకరి):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఆనందోత్సాహం వెల్లివిరిచింది. అభివృద్ధి, సంక్షేమం రెండింటిని సమపాళ్లలో నడిపిస్తూ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటున్న కూటమి పాలనపై రాష్ట్రవ్యాప్తంగా శుభాకాంక్షల వెల్లువ నెలకొంది. ఇదే సమయంలో 'వెన్నుపోటు దినోత్సవం' అంటూ వైసీపీ నాయకులు చేపట్టిన నిరసనలు తుగ్లక్ తీర్మానాలుగా మిగిలిపోతున్నాయని తెలుగుదేశం పార్టీ నేతలు విమర్శలు గుప్పించారు.రావులపాలెం టిడిపి క్యాంప్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో కేకు కట్ చేసి, బాణాసంచాలు కాల్చి, మిఠాయిలు పంచుతూ కూటమి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు చిలుకూరి సతీష్ రాజు మాజీ సీఎం జగన్‌పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.వెన్నుపోటు అంటే...? ప్రజలను కాదు, బాబాయిని గొడ్డలితో చంపినదే కదా అసలైన వెన్నుపోటు:తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు సతీష్ రాజు మాట్లాడుతూ "వెన్నుపోటు అంటే కుటుంబ బంధువుని చంపడమా? తల్లిని ఇంటి నుంచి పంపించడమా? లేదా చెల్లిని వంచించడమా? ఇవన్నీ జగనే చేసిన పనులు. ప్రజల చేతి మీదుగా తిరస్కరించ బడిన తర్వాత ఇప్పుడు వెన్నుపోటు అంటూ దయనీయం నాటకాలు చేయడం ప్రజల దృష్టిని మళ్లించాలనే ప్రయత్నమే" అని ధ్వజమెత్తారు. ప్రజలు ఆశించిన మార్పు ఇప్పుడు కనిపిస్తోంది, అభివృద్ధిపై కక్షతోనే జగన్ వీధుల్లోకి.ఆకుల రామకృష్ణ మాట్లాడుతూ "ఇప్పటికే రాష్ట్రం అప్పుల్లో మునిగిపోయిన నేపథ్యంలో కూడా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతోంది. కొత్తపేట నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. ఇది చూసి ఓర్వలేని జగన్ వెన్నుపోటు దినోత్సవాలు పేరిట జాతిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. ఇది ఆయన రాజకీయ నైతికత రాహిత్యానికి నిదర్శనం" అని అన్నారు. ఒకవైపు ప్రజల సంక్షేమం కోసం ప్రతినిమిషం శ్రమిస్తున్న కూటమి ప్రభుత్వం ఉండగా, మరోవైపు ప్రజలే తిరస్కరించిన వైసీపీ నేతలు విమర్శలకే పరిమితమవుతున్నారని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలోఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు, జక్కంపూడి వెంకటస్వామి, చిలుకూరి సతీష్ రాజు, కేత శ్రీనివాస్, మాసాబత్తుల ఆనందరావు, కాసా సాగర్, కొవ్వూరి అచ్చిరెడ్డి, నందం సత్యనారాయణ, చిన్న కెవి, దాట్ల రాకేష్ వర్మ, సిద్దిరెడ్డి శ్రీనివాస్, సాధనాల శ్రీను, కుసుమే సురేష్, మట్టపర్తి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# విష ప్రచారంతో రాష్ట్ర ప్రగతిని దెబ్బతీస్తున్న వైసీపీ

## - టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి - వానపల్లి పళ్ళాలమ్మకు టీడీపీ నేతల పూజలు




**కొత్తపేట, జూన్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** నిత్యం విష ప్రచారం చేస్తూ వైసీపీ నాయకులు రాష్ట్ర ప్రగతిని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి ధ్వజమెత్తారు. వైసీపీ నేతల బారి నుంచి రాష్ట్రాన్ని కాపాడాలని కోరుతూ బుధవారం కొత్తపేట మండలం వానపల్లి పల్లాలమ్మ అమ్మ వారి ఆలయంలో టీడీపీ నేతలు పూజలు నిర్వహించారు. టీడీపీ కొత్తపేట మండల అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు వానపల్లి పళ్ళమాంబికా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు.ఈ సందర్భంగా ముత్యాల బాబ్జి మాట్లాడుతూ వెన్నుపోటు, పన్నుపోటు, రక్తపోటు అంటూ వైసీపీ నాయకులు చేస్తున్న ప్రచారాలు వారి మానసిక పరిస్థితికి అద్దం పడుతున్నాయన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని గాడిలో పెట్టి, ప్రగతి పథంలో ముందుకు వెళుతున్న వైనాన్ని చూసి ఓర్వలేక వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి అసాంఘిక శక్తులకు మద్దతిస్తూ మరోసారి తన విధ్వంసకర మనస్తత్వాన్ని బయట పెట్టుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి ఏడాదైన సందర్భంగా వైసీపీ నేతలు వెన్నుపోటు దినమంటూ రోడ్లపైకి వచ్చి ట్రాఫిక్ స్తంభింప చేయడం, వాహనదారులను ఇబ్బందులు గురి చేయడం దిన చర్య గా పెట్టుకున్నారన్నారు. వైసీపీ నేతల కుయుక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పల్లి భీమారావు అవిడి డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ చవల జగన్నాధం, కొత్తపేట నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లి ఏసు, వానపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు నూకల వీరన్న, పార్టీ నేతలు మద్దింశెట్టి ఆదియ్య , పోలాబత్తుల సుబ్రహ్మణ్యం, సిద్ధాబత్తుల బహుదూర్, కంచుస్థంభం లక్ష్మణరావు, కంచుస్థంభం రామకృష్ణ, వనుము పల్లంశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# తునికేసు అప్పీల్ ఉపసంహరణపై హర్షం.

## -కాపు జేఏసీ నేత ఆకుల రామకృష్ణ.

**రావులపాలెం, జూన్ 4 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



కాపు రిజర్వేషన్ ఉద్యమంలో భాగంగా 2021లో తునిలో చోటుచేసుకున్న రైలు దగ్ధం ఘటనలో తమపై నమోదైన కేసును రాష్ట్ర ప్రభుత్వం అప్పీల్ నుంచి ఉపసంహరించుకోవడంపై కాపు జేఏసీ నాయకుడు ఆకుల రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు జీవో జారీ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం రావులపాలెం లోని కాపు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... "ఆ ఘటనకు సంబంధించి రైల్వే శాఖ మా పై, మరికొంతమందిపై కేసులు పెట్టింది. ఎన్నోసార్లు కోర్టు వాయిదాలకు హాజరయ్యాం. మాపై వచ్చిన అభియోగాలు నిరూపించలేకపోయారు. అసలు తునిలో జరిగిన అరాచకానికి ఉద్యమ నేతలను బాధ్యుల్ని చేయడం అన్యాయమని కోర్టే ఆ కేసును కొట్టివేసింది. అయినప్పటికీ గత ప్రభుత్వ హయాంలో హైకోర్టులో అప్పీల్ చేశారు. ఈ విషయాన్ని మేము ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన వెంటనే స్పందించి అప్పీల్ ఉపసంహరణకు జీవో విడుదల చేశారు," అని తెలిపారు. ఈ నిర్ణయం ఉద్యమంలో పాల్గొన్న అందరికీ న్యాయం జరిగిందని, దీన్ని చరిత్రాత్మక విజయంగా భావిస్తున్నామని ఆకుల రామకృష్ణ పేర్కొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ఏం సాధించారు?

**-వెన్నుపోటు దినం కార్యక్రమంలో మాజీ ఎంపీ భరత్**



రాజమహేంద్రవరం, జూన్ 4(తెలుగురాష్ట్రం ప్రతినిధి): ఎన్నో హామీలు గుప్పించి సూపర్ సిక్స్ హామీల పేరుతో నమ్మబలికి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని మాజీ ఎంపీ, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ ధ్వజమెత్తారు. ఏడాది పాలనలో చేసింది ఏమీ లేదన్నారు. అందుకే చంద్రబాబు మోసాన్ని ప్రజలకు తెలియజేయడానికి నిరసన కార్యక్రమాన్ని వైసిపి తలపెట్టిందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎంపీ భరత్ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమం బుధవారం జరిగింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా చంద్రబాబు చేసిన మోసం, సాగిస్తున్న అరాచకాలకు నిరసనగా జాంపేట ఆజాద్ చౌక్, జండా పంజా రోడ్, సూర్య హొటల్, సబ్ కలెక్టరేట్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. బాబు ష్యూరిటీ మోసం, ఉచిత పంటల బీమాకు పంగనామాలు, నిరుద్యోగ భృతి నెలకు రూ 3000వేలు ఎప్పుడిస్తావ్ బాబు .. వంటి నినాదాలతో కూడిన ప్ల కార్డులు చేతబట్టి, నల్లబెలూన్ల, నల్ల కండువాలు ధరించి వైసిపి శ్రేణులు ర్యాలీలో పాల్గొన్నారు. అయితే పోలీసులు బెలూన్లను , నల్ల కండువాలను లాక్కుని చిందరవందర చేసారు. డీజేను సీజ్ చేసారు. ఈ చర్యలకు వైసిపి శ్రేణులు నిరసన తెలుపుతూ అడ్డుకోవడం, పోలీసులు నిరసనకారులను లాక్కెళ్లడంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. శాంతియుతంగా ర్యాలీ చేస్తుంటే, పోలీసులు ఇలా చేయడం ఎక్కడి న్యాయమని భరత్ నిలదీశారు. పార్టీ శ్రేణులను లాక్కెళ్ళడాన్ని ఆయన అడ్డుకున్నారు. ర్యాలీ అనంతరం వైసిపి జిల్లా పరిశీలకులు తిప్పల గురుమూర్తి రెడ్డి తదితరులతో కల్సి మాజీ ఎంపీ భరత్ ఆర్డీవోకు వినతిపత్రం అందజేసారు. ఈసందర్భంగా మాజీ ఎంపీ భరత్ మీడియాతో మాట్లాడుతూ ఒక్క హామీ నిలబెట్టుకోలేదు సరికదా రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడిపిస్తున్నారని విమర్శించారు. ప్రజలను అష్టకష్టాలు పెడుతున్నారని, మరోపక్క వైసిపి శ్రేణులపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తూ రాక్షసానందం పొందుతున్నారని ఆయన విమర్శించారు. కూటమి పాలన వచ్చాక రాష్ట్రంలో ఏ వర్గ ప్రజలు సంతోషంగా లేరన్నది వాస్తవమన్నారు. సంపద సృష్టి అని చెప్పారని, ఎక్కడ సృష్టించారని ఆయన నిలదీశారు. సంపద సృష్టించకపోగా లక్షా 60వేల రూపాయలు అప్పు చేసి, రాష్ట్రాన్ని అప్పులమయం చేశారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో ధాన్యం రైతులు గానీ, మిర్చి రైతులు గానీ, ప్రత్తి రైతులు గానీ, ఆక్వా రైతులు గానీ, పొగాకురైతులు గానీ, ఏ రైతుని చూసినా పరిస్థితి దయనీయంగానే ఉందన్నారు. ఏ రైతుకి మద్దతు ధర రావడం లేదన్నారు. రైతులకు సబ్సిడీ ఇస్తామని చెప్పి ఇవ్వడం ఎందుకు ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి నెలకు రూ 3000వేలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని భరత్ పేర్కొన్నారు. ఆఖరికి డీఎస్సీ కూడా ఆలస్యంగా ప్రకటించి కనీసం సమయం కూడా ఇవ్వకుండా పరీక్షలు పెట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన విమర్శించారు. ప్రభుత్వ హామీలు నెరవేర్చకపోవడాన్ని నిరసిస్తూ శాంతియుతంగా ర్యాలీ చేస్తుంటే, కార్యకర్తల నుంచి నల్ల బెలూన్లు, కండువాలు, ఫ్లెక్సీలను పోలీసులు లాక్కోవడం, డీజే వాహనాన్ని సీజ్ చేయడం దారుణమని భరత్ విమర్శించారు. ఎల్లకాలం చంద్రబాబు ప్రభుత్వం అధికారంలో ఉండదన్న విషయం పోలీసులు గుర్తుపెట్టుకోవాలన్నారు. రేపు రాబోయేది మా ప్రభుత్వమేనని, అది ప్రజా ప్రభుత్వమని తెలుసుకోవాలని ఆయన వ్యాఖ్యానించారు. వాలంటీర్లకు పదివేలు జీతం చేస్తామని ఎన్నికల ముందు పవన్ కళ్యాణ్ చెప్పారని, అయితే ఎన్నికలయ్యాక వాలంటీర్లను పీకేశారని, దీనికి ఏమి సమాధానం చెబుతారని భరత్ ప్రశ్నించారు. రేషన్ నేరుగా ఇంటికి అందించే ఎండియు ఆపరేటర్లను తొలగించి, మళ్ళీ షాపుల దగ్గరకు రమ్మనడం దారుణమన్నారు. ఎండియు ఆపరేటర్లకు ఒప్పందం ఇంకా రెండేళ్ల వరకు ఉన్నప్పటికీ తొలగించడం దారుణమన్నారు. పిల్లనిచ్చిన మామను వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు ఇప్పుడు ప్రజలకు వెన్నుపోటు పొడిచారని, రేపొద్దున పవన్ కళ్యాణ్ కి కూడా వెన్నుపోటు తప్పదని భరత్ వ్యాఖ్యానించారు. ఇది గుర్తించి నడుచుకోవాలన్నారు. ఈ ఆందోళన కార్యక్రమానికి విశాఖ నుంచి వచ్చిన పరిశీలకులు గురుమూర్తి రెడ్డికి, అలాగే ఆందోళనలో పాల్గొన్న వైసిపి శ్రేణులకు భరత్ ధన్యవాదాలు తెలిపారు. వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఏడాదిలోనే కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత


**-వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ**




రాజమహేంద్రవరం రూరల్, జూన్ 4(తెలుగురాష్ట్రం ప్రతినిధి): చంద్రబాబు కూటమి ప్రభుత్వంపై తొలి ఏడాదిలోనే తీవ్ర ప్రజావ్యతిరేకత వచ్చిందని, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తొలి ఏడాదిలోనే ఇంత ప్రజావ్యతిరేకత ఎదుర్కొన్న ఏపార్టీలేదని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీమంత్రి, నియోజకవర్గ ఇన్‌చార్జి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా బుధవారం వెన్నుపోటుదినం నిరసన కార్యక్రమంలో భాగంగా చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, నియోజకవర్గ పరిశీలకుడు, వైఎస్సార్‌సీపీ యువజన విభాగ రీజనల్ కోఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ ఆధ్వర్యంలో బొమ్మూరులోని వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతికి చెల్లుబోయిన వేణు, జక్కంపూడి గణేష్, చందన నాగేశ్వర్ తదితరులు కూటమి ప్రభుత్వం హామీల వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గడచిన ఏడాది కాలంలో ఎన్నికల ముందు ప్రజలకు చెప్పిన ఏ హామీని అమలు చేయకుండా కేవలం డైవర్షన్ పాలిటిక్స్ తోటే రాజకీయం చేస్తున్నటువంటి పరిస్థితిలున్నాయన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే తొలి ఏడాదిలోనే 99శాతం హామీలు అమలు చేయడం జరిగిందన్నారు. కరోనా వంటి విపత్కరపరిస్థితి వచ్చినప్పటికీ సంక్షేమంను ఎక్కడా ఆపలేదన్నారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు వైఎస్ జగన్ పెద్దపీట వేయడం జరిగిందన్నారు. చంద్రబాబు పాలనలో వ్యవస్థలన్నీ సర్వనాశనం అయ్యాయన్నారు. తొలి ఏడాదిలోనే రికార్డుస్థాయిలో రూ,1,50లక్షల కోట్లు అప్పులు చేశారన్నారు. ఏడాదిలోనే రైతులను సంక్షభంలోకి నెట్టేశారని, ఆడబిడ్డలను, నిరుద్యోగ యువతను సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేయకుండా మోసం చేశారన్నారు. వైఎస్ జగన్ తెచ్చిన సంక్షేమ పథకాలను సైతం ఎత్తేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలు వెన్నుపోటుకు గురయ్యారన్నారు. ప్రజల పక్షాన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్‌సీపీ జిల్లాలో ఏడు నియోజకవర్గాల్లో వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమంలు నిర్వహించి కలెక్టరేట్, ఆర్డీవో, తహసీల్దార్‌లకు వినతిపత్రంలు అందజేయడం జరిగిందన్నారు. ఎన్నికలు హామీలు అమలుచేసేవరకు వైఎస్సార్‌సీపీ ప్రజలకు అండగా పోరాడుతుందని చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని వైఎస్సార్‌సీపీ యువజన విభాగ రీజనల్ కోఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ డిమాండ్ చేశారు. ముఖ్యంగా యువతకు నిరుద్యోగభృతి అని, రైతులకు అన్నదాత సుఖీభవ అందిస్తామని ఇప్పటివరకు అమలు చేయకుండా మోసం చేశారన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయకుండా రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో అక్రమ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమంనకు బదులుగా కూటమి ప్రభుత్వం భాగస్వామ్య పార్టీ మరో కార్యక్రమం చేపడుతుందన్నారు. ఇది కేవలం వైఎస్సార్‌సీపీని రెచ్చగొట్టేందుకు రోడ్లుపైకి రావడం దారుణమన్నారు. నిజంగా నిజంగా ఏడాదికాలంలో ఎన్నికల హామీలను నెరవేర్చకుండా పండుగలను చేసుకోవడం వారి వైఖరికి సిగ్గు పడాలన్నారు. ఐదేళ్ల పాటు వైఎస్సార్‌సీపీ తరుపున ప్రజలకు అండగా నిలబడతామని జక్కంపూడి గణేష్ స్పష్టం చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సంక్షేమంతో ప్రజలు సంతోషంగా ఉన్నారని, కూటమి ప్రభుత్వం ప్రజలు సర్వనాశనమయ్యారని ఏపీగ్రీనింగ్ అండ్‌బ్యూటిఫికేషన్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ చందన నాగేశ్వర్ పేర్కొన్నారు. వైఎస్ జగన్ పాలనలో ఉన్న వాలంటీర్ వ్యవస్థను, ఇంటింటిరేషన్ పంపిణీ వ్యవస్థలను తొలగించడం దారుణమన్నారు. కూటమిప్రభుత్వంనకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు నక్కా శ్రీనగేష్ మాట్లాడుతూ చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయదని తెలిసే మెనిఫెస్టోను విడుదల సమయంలో చంద్రబాబు,పవన్‌కళ్యాణ్‌లకు బీజేపీ నేత దూరంగా ఉన్న విషయం అందరికి తెలిసిందేనన్నారు. సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేయకపోవడంతో ప్రజలు సూపర్‌వెక్స్ అయ్యాపోయారన్నారు. ప్రముఖ న్యాయవాది గొందేశి శ్రీనివాసులరెడ్డి, కడియం మండల పార్టీ అధ్యక్షులు యాదల సతీష్‌చంద్రస్టాలిన్, రాష్ట్ర, జిల్లాల, నియోజకవర్గ వివిధవిభాగాల పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీజేపీ రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టిస్తోంది

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ టీకే విశ్వేశ్వర రెడ్డి**




రాజమహేంద్రవరం, జూన్ 4(తెలుగురాష్ట్రం విలేకరి): తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య సంరక్షణ.. రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ బుధవారం జరిగింది. స్థానిక కోటగుమ్మం వద్ద దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ర్యాలీ ప్రారంభించారు. ప్రతి షాప్ కి వెళ్లి ప్రజలకు ప్రజాస్వామ్య సంరక్షణ రాజ్యాంగ పరిరక్షణ కరపత్రాలు పంపిణీ చేశారు. మెయిన్ రోడ్డు మీదుగా ఫ్రూట్స్ మార్కెట్, గాంధీ, నెహ్రూ విగ్రహాల సెంటర్ వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా టీ.కే. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టిస్తోందని ఆరోపించారు. సాక్షాత్తు హోమ్ మంత్రి అమిత్ షా పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ పట్ల అవమానకరంగా వ్యవహరించారని ధ్వజమెత్తారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పక్కనపెట్టి హిందూ రాజ్యాంగాన్ని తేవాలని బిజెపి చేస్తున్న కుట్రలను ప్రజలందరూ తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. త్వరలోనే మన భారత దేశానికి కాంగ్రెస్ యువ నేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ ప్రజలకు అన్ని విధాలుగా అన్యాయం చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దింపాలని కోరారు. ఈ రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలను వివరించి వారిలో చైతన్యం తేవడానికి కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీకి మంచి స్పందన వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీలు కొనసాగుతాయని తెలిపారు. పిసిసి ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్, రాజమండ్రి సిటీ అధ్యక్షులు అబ్దుల్లా షరీఫ్, ప్రచార కమిటీ చైర్మన్ డాక్టర్ వడయార్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు మోతా శారద, రాజమండ్రి రూరల్ కోఆర్డినేటర్ తడాల కొండరాజు, రాజానగరం కోఆర్డినేటర్ శ్రీనివాస్ వడియార్, నిడదవోలు కోఆర్డినేటర్ కారంకి వెంకటేశ్వరరావు, నిడదవోలు సిటీ ప్రెసిడెంట్ మేడవరపు భద్రం దొర, పిసిసి సెక్రెటరీ చిన్నం మురళీకృష్ణ, కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాకర్ల శ్రీ హరి బాబు, జిల్లా దివ్యాంగుల కాంగ్రెస్ అధ్యక్షులు విజయ దుర్గా రెడ్డి, పిసిసి మెంబర్స్ బెజవాడ రంగారావు, పట్నాల శ్రీనివాసరావు, వెలగా రామకృష్ణ, సుంకర సత్యనారాయణ, సాఖ పుల్లారావు, పాకా సురేష్, ఎండి జమీర్ రహ్మాన్, పిఎస్ఎన్ రాజు, యు. సత్తిబాబు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బిల్డర్ బాబి, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు కోడినాగుల పట్టాభి, కాగిత సుధాకర్, బత్తిన చంద్రరావు, పిరుదోష్, జావిద్ అత్తర్, ఆలీ, తూర్పుగోదావరి జిల్లా అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్లు, వివిధ విభాగాల ప్రెసిడెంట్లు, వైస్ ప్రెసిడెంట్లు, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు ప్రజాస్వామ్య సంరక్షణ రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ స్మారక పురస్కారాన్ని అందుకున్న రామరాజు


**- రామరాజు ను సత్కరించిన వాకర్స్ సభ్యులు**




భీమవరం, జూన్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి) ఎన్టీఆర్ జయంతి ఉత్సవాలలో భాగంగా మే 31న విజయవాడ లోని ఎక్స్ రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్మారక పురస్కారాన్ని అందుకున్నట్లు వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ వాకర్ గుంటూరి రామరాజు తెలిపారు. భీమవరంలోని తాలూకా ఆఫీస్ కాంపౌండ్ లోని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనేక రంగాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు చేసి బహుముఖ ప్రతిభ కనబరిచినందుకు ఈ పురస్కారాన్ని అందించారని తెలిపారు. సినీనటులు రాజేంద్ర ప్రసాద్, రాష్ట్రమంత్రి కందుల దుర్గేష్, మండలి బుద్ద ప్రసాద్, గద్దె రామ్మోహన్ తదితర ప్రముఖుల చేతుల మీదుగా అవార్డు అందుకున్నామని అన్నారు. ఎన్నో ఏళ్లుగా సేవా కార్యక్రమాలను చేపడుతున్నానని, సమాజానికి ఏదో సేవా చేయాలన్నదే నా ధ్యేయమని, నా సంపాదనలో 10 శాతం సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నానని ఆయన తెలిపారు. కాలేజీ లో బెస్ట్ ఎన్ సిసి అవార్డు కూడా సాధించానని అన్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 201 గవర్నర్ గా రామరాజు వాకర్స్ ఉద్యమ బలోపేతానికి కృషి చేస్తూ జిల్లాలో క్రొత్త వాకర్స్ క్లబ్ లను ఏర్పాటు చేస్తూ మహాత్మా గాంధీ ఫెలోషిప్ లను కట్టించడం ద్వారా సంస్థ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడానికి కృషి చేస్తున్నారని కాబినెట్ సెక్రటరీ గాదిరాజు కృష్ణంరాజు (బాబు), ట్రెజరర్ పాకలపాటి సీతారామరాజు, బులెటిన్ చీఫ్ ఎడిటర్ డా ఎస్ఎస్ఎన్ రాజు, ఎడిటర్ భట్టిప్రోలు శ్రీనివాసరావు, జాలీవాకర్ జి అప్పలరాజు అన్నారు. కార్యక్రమంలో సభ్యులు ఎయు భాస్కరరావు, కె చంద్రరావు, కె పాండు రంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవిద్యా గణపతి స్వామి మహా కుంభాభిషేకం కలశ ఊరేగింపు

భీమవరం, జూన్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి) భీమవరం గునుపూడిలోని శ్రీవిద్యా గణపతి స్వామివారి 12వ వార్షిక






మహోత్సవ వేడుకలలో భాగంగా బుధవారం అష్టోత్తర శతకలశ పూర్వక మహా కుంభాభిషేకం నిర్వహించారు. శ్రీఉమా సోమేశ్వర గునుపూడి బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో విద్య గణపతి ఆలయంలో నుంచి 108 మంది మహిళా భక్తులు కలశలతో పట్టణ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) కలశ ఊరేగింపు ను ప్రారంభించారు. ముందుగా విద్య గణపతి స్వామి వారిని దర్శించుకుని మాట్లాడారు. 12 ఏళ్లు పూర్తి చేసుకోవడం అంటే పుష్కర కాలం పూర్తి చేసుకున్న దేవాలయంతో సమానమని, పుష్కర కాలం దాటిన దేవాలయానికి మహా కుంభాభిషేకం నిర్వహించడం గొప్ప విశేషమని అన్నారు. అనంతరం స్వామివారికి శిఖరానికి మహా కుంభాభిషేకం నిర్వహించారు. వేలాది మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు హనుమ కిరణ్, అయ్యప్ప, వారణాసి పోలీస్, చెరుకుపల్లి సంతోష్, బ్రహ్మజ్యోసుల ప్రసాద్ మహిళ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైఎస్సార్ సీపీ వెన్నుపోటు దినం

భీమవరం, జూన్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి) భీమవరం ప్రకాశం చౌక్ సెంటర్ లో బుధవారం పట్టణ వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని నిర్వహించారు. కూటమి సర్కార్ ఇచ్చిన హామీలు గాలికి వదిలేసిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని వైఎస్సార్ సీపీ శ్రేణులు నినాదాలు చేశారు. ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చైర్మన్ కోయ్యే మోషేన్ రాజు, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు గాదిరాజు రామరాజు, కోడె యుగంధర్, ఎఎస్ రాజు, పేరిచర్ల విజయ నరసింహరాజు, ఇంటి సత్యనారాయణ, చినమిల్లి వెంకట రాయుడు తదితరులు పాల్గొన్నారు.



ఉభయ గోదావరి
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక


# పర్యావరణ పరిరక్షణ ఒక సామాజిక బాధ్యత



**జీలుగుమిల్లి, జూన్4 (తెలుగురాష్ట్రం విలేకరి):** జీలుగుమిల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలోప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించినట్టు జీలుగుమిల్లి హెచ్ పి పెట్రోల్ బంక్ డీలర్ మొడియం శ్రీనివాసరావు తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, భావితరాలకు కాలుష్య రహిత వాతావరణం, సక్రమమైన ఋతువులు, జీవ వైవిధ్యం, సారవంతమైన భూములు , స్వచ్ఛమైన గాలి నీరు అందించవలసిన బాధ్యత ప్రస్తుత సమాజంపై ఉన్నదని అన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. 2025 డిసెంబర్ నాటికి పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, రోడ్డు మార్జిన్ లలో 2025 మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకొని కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు కోర్స పోసమ్మ, ఇంచార్జ్ ఎంపీడీవో టి. నిఖిల్ మధు శరణ్, సూపర్డెంట్ మంగతాయారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ బి. గాయత్రి, డాక్టర్ ఎం. మణికంఠేశ్వర్, సిబ్బంది, పెట్రోల్ బంక్ మేనేజర్ పండు నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.


# అరాచక పాలనకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పిన రోజు

## -మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు



**రంపచోడవరం, జూన్ 4 (తెలుగు రాష్ట్రం విలేకరి):** ఈరోజు ప్రజాస్వామ్యం గెలిసిన రోజు ప్రజాస్వామ్యంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి మద్దతుతో దుష్ట పాలనను అంతమందించిన రోజు ఈరోజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి వెన్నుపోటు దినం పాటించమని పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునివ్వడం సిగ్గుచేటు అని మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు ఎద్దేవా చేశారు. ఒక సంవత్సరం కాలంలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేదని ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందని తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు ఆరోపించారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా మొదటిగా మూడు సిలిండర్లు ఇస్తున్నారు తల్లికి వందనం జూన్ 15 లోపు ఇస్తున్నాం ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు 15 లోపు జిల్లాలలో తిరుగుటకు ఏర్పాటు చేస్తున్నారు అన్నదాత సుఖీభవ కేంద్రం ఇచ్చే నిధులతో కలిపి ఖరీఫ్ సీజన్నుండి మూడు దఫాలుగా ఇవ్వడం జరుగుతుంది.రెండు వేలు రూపాయలు పెన్షన్ మూడు వేలు చేయడానికి నాలుగు సంవత్సరాలకు కానీ ఇవ్వలేకపోయారు సరే నువ్వు ఇచ్చిన హామీలలోను జలయజ్ఞానికి వెన్నుపోటు పొడి చావు.రెండు లక్షల 30 వేల ఉద్యోగాలు ఇస్తానని ఇవ్వకుండా వెన్నుపోటు పొడిచావు.అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలను రెగ్యులర్ చేస్తానని చేయకుండా వెన్నుపోటు పొడి చావు.బహుళార్థక సాధక ప్రాజెక్టు అయిన పోలవరం ప్రాజెక్టు 7 లక్షల20 వేల ఎకరాలకు,మరియు 960 మెగా వాట్లకు విద్యుత్ శక్తి ఉత్పత్తి అయ్యే ప్రాజెక్టుకు వెన్నుపోటు పొడిచావు.ఈ ఐదు సంవత్సరాల కాలంలో అమరావతి రాజధాని లేకుండా వెన్నుపోటు పొడిచావు.జల జీవన్ మిషన్లో ఇంటి ఇంటికి కులాయి పథకం 16 వేల 483 కోట్లు కేంద్రం ఇస్తే ఖర్చు పెట్టకుండా వెన్నుపోటు పొడిచావు. మద్యపాన నిషేధం చేస్తానని చేయకుండా నీ సొంత బ్రాండ్లను మద్యం అమ్మకానికి వేలకోట్లు రూపాయలు సంపాదించి మద్యపాన నిషేధానికి వెన్నుపోటు పొడిచావు. ఎస్ టి,ఎస్ సి, బి సి,ఆయా వర్గాలకు చందవలసిన నిధులను దారి మళ్లించి వెన్నుపోటు పొడిచావు.నీకు ప్రభుత్వ పాలన చేతకాక మద్యంలో 25 వేల కోట్ల అప్పు తెచ్చావు విశాఖలో 13 స్థలాలను తాకట్టుపెట్టి వెన్నుపోటు పొడిచావు.చివరికి మీ బాబాయిని నీ మనుషులతో గొడ్డలిపోటుతో హత్య జరిగితే నారా సుర రక్త చరిత్రతో వెన్నుపోటు పొడిచింది గాక ఇంకా సిగ్గు లేక వెన్నుపోటు రాజకీయాల చేయడం సరిగాదని మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి ఆరోపించారు.

# డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు కోసం భూములు పరిశీలన



**జగ్గయ్యపేట, జూన్ 4 (తెలుగురాష్ట్రం విలేకరి):** కేంద్ర ప్రభుత్వం డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు కొరకు నియోజకవర్గంలోని వేదాద్రి, జయంతిపురం గ్రామాలలో భూములను డిఆర్డిఓ డీ.జే.ఆర్ జోషి, ఏపీఐఐసీ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో భూములను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పరిశీలించారు. అనంతరం తాతయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలో డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటుకు బుధవారం డి జే ఆర్ జోషితో కలిసి క్షేత్రస్థాయిలో భూములు పరిశీలించడం జరిగిందని భూములలో సాయిల్ టెస్టింగ్ కూడా చేయాలని మరల 15 రోజులలో కూడా సంబంధిత డిపార్ట్మెంట్ వాళ్లు వచ్చి మరికొన్ని పరిశీలనలు చేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా డిఫెన్స్ క్లస్టర్ పెట్టడం వల్ల జగ్గయ్యపేట నియోజకవర్గం యువతకి ఉపాధి కలుగుతుందని చిన్న పరిశ్రమల అభివృద్ధి కూడా ఉంటుందని, క్షేత్రస్థాయిలో అంత త్వరగా అధికారులు రావడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. డిఫెన్స్ క్లస్టర్ కోసం కృషి చేసిన చంద్రబాబునాయుడుకి, ఎంపీ కేసినేని శివనాథ్ కి, మంత్రి నారా లోకేష్ కి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.ఎస్.ఎస్. ప్రసాద్, డిప్యూటీ కలెక్టర్ ఏపీఐఐసి బాబ్జి, జడ్. ఎమ్. నాగార్జున రెడ్డి, ఆర్డీవో బాలకృష్ణ, తాసిల్దార్ మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# జమాల్ ఖాన్ ఛారిటబుల్ ట్రస్ట్ వారి ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి బెడ్ షీట్లు విరాళం




**చింతూరు, జూన్4(తెలుగు రాష్ట్రం విలేకరి):** జమాల్ ఖాన్ ఛారిటబుల్ ట్రస్ట్ వారు చింతూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి 100 బెడ్ షీట్లు విరాళంగా ఇచ్చారు. ఆసుపత్రిలో సంరక్షణ పొందుతున్న రోగుల సురక్ష కోసం అందించారు. ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలకు చెయ్యడానికి, మొత్తం రోగులను మెరుగుపరచడానికి ట్రస్ట్ చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా ఈ సమాజానికి సేవ చేయడానికి అవసరమైన వారికి అవసరమైన వస్తువులను అందించడంతో సహా వివిధ దాతృత్వ కార్యకలాపాలు చేస్తున్నామని తెలిపారు."ఈ విరాళం ద్వారా హాస్పిటల్ కి సేవ చేసే అవకాశం లభించినందుకు మేము కృతజ్ఞులం" అని జమాల్ ఖాన్ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి జమాల్ ఖాన్ అన్నారు. "ప్రతి ఒక్కరూ వారి ఆసుపత్రిలో ఉన్నప్పుడు శుభ్రమైన మరియు సౌకర్యవంతమైన పరుపుతో సహా ప్రాథమిక అవసరాలను పొందటానికి అర్హులని చెప్పారు. జమాల్ ఖాన్ ఛారిటబుల్ ట్రస్ట్ వారి దాతృత్వానికి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోటిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విరాళం అనేక మంది రోగులకు ప్రయోజనం చేకూరుస్తుందని, నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించడానికి ఆసుపత్రి చేస్తున్న ప్రయత్నాలకు దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జమాల్ ఖాన్, డాక్టర్ కోటిరెడ్డి సూపరింటెండెంట్, టిడిపి నాయకులు జహంగీర్, సల్మాన్ రాజ్, జావేద్ సిబ్బంది పాల్గొన్నారు

# వైసిపి గోబెల్స్ ప్రచారం మానుకోవాలి.


## -టిడిపి లీగల్ సెల్ అధ్యక్షుడు బడుగు భాస్కర్ జోగేష్.



**అయినవిల్లి, జూన్ 4 (తెలుగు రాష్ట్రం విలేకరి):** వైసిపి గోబెల్స్ ప్రచారాన్ని మానుకుని నిర్మాణాత్మకంగా వ్యవహరించటం నేర్చుకోవాలని పి.గన్నవరం నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు బడుగు భాస్కర్ జోగేష్ హితవు పలికారు. జూన్ 4న వైసిపి 'వెన్నుపోటు దినం' గా రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాలు చేపట్టటాన్ని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం అంతమై డా.అంబేడ్కర్ రాజ్యాంగాన్ని పునరుద్ధరించే కృషిలో భాగస్వాములయిన ప్రతిఒక్కరిని ఆయన అభినందించారు. తమ విజ్ఞతతో వైసిపి విముక్త ఆంధ్రప్రదేశ్ ను సాధించిన రాష్ట్ర ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.హత్యా రాజకీయాలకు చరమగీతం పాడి ప్రజా ప్రభుత్వం స్థాపించబడిన ఈ రోజు రాష్ట్ర చరిత్రలో ప్రత్యేకంగా మిగిలిపోతుందని అన్నారు. వెన్నుపోటులు వైసిపికి వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు.తమ నిరంకుశ వైఖరి కారణంగా జగన్ పార్టీ ప్రతిపక్ష హోదాను సైతం కోల్పోయిందని

# డీఎస్పీ రామారావు సేవలు అభినందనీయం

## - పలువురు అడిషనల్ ఎస్పీలు ప్రశంసలు



**రాజమహేంద్రవరం, జూన్ 4 (తెలుగు రాష్ట్రం విలేకరి):** పోలీసు శాఖలో నలభై సంవత్సరాల పాటు విశేష సేవలందించిన రాజమహేంద్రవరం సిఐడి డీఎస్పీ చిలకా వెంకట రామారావు సేవలు అభినందనీయమని పలువురు అడిషనల్ ఎస్పీలు ప్రశంసించారు. గత నెల 31న పదవీ విరమణ చేసిన రామారావు కు మంగళవారం రాత్రి రాజమహేంద్రవరం వివి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో పదవి విరమణ వేడుక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా విచ్చేసిన తూర్పుగోదావరి జిల్లా అడ్మిన్ అడిషనల్ ఎస్పీ ఎన్‌బిఎమ్ మురళీకృష్ణ, సిఐడి అడిషనల్ ఎస్పీ ఆత్మా పర్విన్, విజయవాడ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ ఎవిఎల్ ప్రసన్నకుమార్ తదితరులు రామారావు పోలీస్ శాఖ లో చేసిన సేవలను కొనియాడారు. పోలీస్ అధికారిగా సుదీర్ఘ కాలం పాటు పనిచేసినప్పటికీ ఎక్కడా ఎలాంటి వివాదానికి తావు లేకుండా పదవీ విరమణ చేశారన్నారు. ప్రస్తుత రోజుల్లో ఇలా ఎలాంటి మరకలు లేకుండా బయటపడటం అసాధ్యమైనదని వారు పేర్కొన్నారు.అలాగే రామరావుతో పాటు పనిచేసి అడిషనల్ ఎస్పీలు గాను, డీఎస్పీలు గాను పదవి విరమణ చేసిన అరిటాకుల శ్రీనివాసరావు, పసుపులేటి రామారావు, ఆవుల సుబ్బారావు, వీరారెడ్డి,పిపి గోపాలరావు, కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీమోహన్, తూర్పుగోదావరి జిల్లా విద్యుత్ శాఖ ఎస్పీ తిలక్, డిప్యూటీ డిఎంహెచ్‌వొ డాక్టర్ కోమలి,రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆకుల రామకృష్ణ, జనసేన నాయకులు రాచకొండ శ్రీనివాస్,పలు శాఖల అధికారులు, ఉద్యోగులు రామారావు బంధుమిత్రులు ఆదివారం ఈ పదవీ విరమణ వేడుకలకు విచ్చేశారు. రామారావు సుజాత దంపతులను గజమాలలు,శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి

## - ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన...- మాజీ ఎమ్మెల్సీ వి.వి.వి.చౌదరి కూర్మాపురం(అబ్బు)....



**రాయవరం, జూన్ 4(తెలుగురాష్ట్రం విలేకరి):** వైకాపా అధీనంలో ఉన్న అరాచక పాలన నుండి రాష్ట్ర ప్రజలు విముక్తి పొందిన జూన్ 4 పండుగ రోజుని తెదేపా సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ వి.వి.వి.చౌదరి కూర్మాపురం(అబ్బు)అన్నారు. మండలంలోని కూర్మాపురం గ్రామంలో నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చౌదరి మాట్లాడుతూ రామాయణంలోని అత్యంత ముఖ్యమైన ఘట్టాలలో ఒకటైన రావణాసుర వధ, అధర్మం పై ధర్మానికి విజయాన్ని సూచిస్తుందనీ,"జగనాసుర" రాజ్యం పోయి రామరాజ్యం ఏర్పడి నేటికి ఏడాది పూర్తయిందని పేర్కొన్నారు. వైకాపా అధీనంలో ఉన్న అరాచక పాలన నుండి రాష్ట్ర ప్రజలువిముక్తి పొందిన పండుగ రోజునీ,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో సుపరిపాలనతో ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా పేద ప్రజలకు అండగా పనిచేస్తున్న మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని,ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ,రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించే ఈ ప్రభుత్వం ప్రజల మద్దతుతో మరింత బలపడాలని ఆకాంక్షించారు.

# సరైన వైద్యంతోనే ఆరోగ్యవంతమైన సమాజం.




**భీమవరం: జూన్ 4(తెలుగురాష్ట్రం విలేకరి):** సరైన వైద్యంతోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం జరుగుతుందని, ఇందుకు ప్రభుత్వ వైద్యాధికారులు, సిబ్బంది కృషి ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.బుధవారం భీమవరం విష్ణు కాలేజీ సమావేశ మందిరంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొని వివిధ వైద్య అంశాలు, పౌష్టికాహారం పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో డెలివరీలు చేయడం, మంచి వైద్య సేవలను అందించడం ద్వారా స్థానిక ప్రజలలో నమ్మకాన్ని పొందాలన్నారు. పీహెచ్సీలో డెలివరీకి వైద్యం దొరకదనే సందేహం ప్రజల్లో ఉండకూడదని, ఈ విధమైన కారణంతోనే ప్రైవేట్ హాస్పిటల్స్ కు ఒక వారం రోజులు ముందే వెళ్ళి జాయిన్ అవ్వడంతో చాలా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఒక డెలివరీకి ఖర్చు సుమారు యాభై వేల పైమాటే అని, ఈ విషయం వారిని ఆర్థికంగా దెబ్బతీస్తుందన్నారు. అన్ని సౌకర్యాలు ఉన్న పీహెచ్సీలలో డెలివరీలను కచ్చితంగా నిర్వహించాలన్నారు. మే నెలలో అత్యధిక డెలివరీలు నిర్వహించిన వేల్పూరు, పెనుమంట్ర, మంచిలి, లంకలకోడేరు, పాడూరు పీహెచ్సీల వైద్యాధికారులను, సిబ్బందిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. తక్కువ బరువుతో పుట్టిన పిల్లలను, ఎత్తు, బరువు పెరగని పిల్లలను, పౌష్టికాహార లోపంతో మరాస్మస్ వ్యాధి కలిగిన పిల్లలు ఈ మూడు కేటగిరిల పిల్లలను గుర్తించి సరైన వైద్యం, పౌష్టికాహారం అందేలా చూడటంతో పాటు, వారి తల్లులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి ఒక్క పిల్లలకు విడివిడిగా గ్రోత్ చార్ట్ నిర్వహించాలని ఆదేశించారు. పుట్టుకతో తక్కువ బరువు కలిగిన పిల్లలు పాలు కోసం ఏడ్చిన ఏడకపోయినా ప్రతి రెండు గంటలకు ఒకసారి తల్లిపాలు ఇవ్వాలన్నారు. అలాగే జెనెటిక్ ప్రాబ్లం కాకుండా ఎత్తు, బరువు పెరగని పిల్లలను ప్రభుత్వ పిల్లల వైద్యులకు చూపించాలన్నారు. పిల్లలు నమోదు కచ్చితంగా జరగాలని, ఆడ, మగ పిల్లల వ్యత్యాసం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో కారణాలను విశ్లేషించడంతోపాటు, కారణం లేకుండా అబార్షన్లు ఏమైనా ఎక్కువ జరుగుతున్నాయా, ఆర్ఎంపీల పాత్ర ఏమైనా ఉందా అని ఆరా తీయాలన్నారు. అకారణంగా అబార్షన్లు నిర్వహిస్తే పి.సి.పి.ఎన్.డి.టి చట్టం ప్రకారం చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. గర్భిణీ మహిళలకు ఎర్లీ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని, గర్భం దాల్చిననాటి నుండే మెరుగైన వైద్య సహాయం అందించడానికి దోహద పడుతుందన్నారు. బిపి, షుగర్, కిడ్నీ తదితర వ్యాధులు ఉన్నవారికి అత్యంత జాగ్రత్తగా వైద్యం నిర్వహించడానికి అవకాశం ఉంటుందన్నారు. దీని ద్వారా మాతా, శిశు మరణాలను నిరోధించవచ్చు అన్నారు. వైద్య పరంగా డెలివరీ అయిన 40 రోజుల తర్వాత ఎవరైనా తల్లి మరణిస్తే మాతృ మరణంగా నమోదు చేయరని, ఐదారు నెలల వరకు అటువంటి తల్లులకు వైద్య సహాయాన్ని తప్పనిసరిగా పర్యవేక్షించాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశాలు అందిస్తున్న సేవలు కారణంగా చాలా కుటుంబాలు సంతోషంగా ఉంటున్నాయని కొనియాడారు. కొన్ని ఏరియా హాస్పిటల్స్ లో డెలివరీలు చాలా తక్కువగా ఉంటున్నాయని, ప్రభుత్వ ఆసుపత్రిలలో డెలివరీలు పెరగాలన్నారు. గర్భిణీలలో రక్తహీనత అనేది లేకుండా చూడాలని, సరైన పౌష్టికాహారం తీసుకుంటేనే ఆరోగ్యవంతమైన, తెలివిగల పిల్లలు పుడతారని, ఈ విషయాన్ని తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. ఇటీవల వీరవాసరం మండలం మత్స్యపురి గ్రామం శివారు పంట పొలాల్లో ప్రసవించిన మహిళకు సకాలంలో వైద్య సేవలు అందించిన వైద్యాధికారిని, సిబ్బందిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. కౌమార దశ ఆడపిల్లలకు కిశోరి వికాసం పేరిట నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను ఈనెల 20 వరకు కొనసాగించాలని, సిడిపిఓలు, సూపర్వైజర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆడపిల్లలకు పరిశుభ్రత, రక్తహీనత, తదితర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ లకు ఆకర్షణలో జరిగే పొరపాటులను కూడా వివరించాలన్నారు. ప్రధానమంత్రి టిబి ముక్తభారత్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, దీనిలో భాగంగా క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి సరైన సమయంలో వైద్య సహాయాన్ని, పౌష్టికాహారం తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.గీతా బాయి, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సుజాత రాణి, డిఐఓ డాక్టర్ దేవ సుధాలక్ష్మి, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కీర్తి శ్రవణ్, డిపిఎంఓ సిహెచ్ ధనలక్ష్మి, ఏవో డాక్టర్ సిహెచ్ భావన, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ క్రాంతి, ఎస్.ఓ ప్రసాద్, మెడికల్ అధికారులు, సూపర్వైజర్లు, సిడిపిఓలు, ఐ సి డి ఎస్ సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నీది మామూలు ఘనత కాదు..

## ఆర్సీబీ కెప్టెన్ పటిదార్‌కు గిఫ్ట్ ఇచ్చిన కోహ్లీ!



- ఐపీఎల్ 2025 విజేతగా నిలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు
- 18 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఆర్సీబీకి దక్కిన తొలి ఐపీఎల్ టైటిల్
- ఫైనల్లో పంజాబ్ కింగ్స్‌పై 6 పరుగుల తేడాతో గెలుపు
- కెప్టెన్ రజత్ పాటిదార్‌కు తన బ్యాట్‌ను బహుమతిగా ఇచ్చిన విరాట్ కోహ్లీ
- ధోనీ తర్వాత మరో అరుదైన ఘనత సాధించిన కోహ్లీ

ఐపీఎల్ చరిత్రలో ఒక సువర్ణాధ్యాయం లిఖించబడింది. అభిమానుల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టు ఐపీఎల్ 2025 ట్రోఫీని గెలుచుకుంది. దాదాపు 18 సంవత్సరాలుగా ఊరిస్తున్న టైటిల్‌ను రజత్ పాటిదార్ సారథ్యంలోని ఆర్సీబీ సొంతం చేసుకుంది. హెూరాహెూరీగా సాగిన ఫైనల్ పోరులో పంజాబ్ కింగ్స్‌పై 6 పరుగుల తేడాతో విజయం సాధించి, తొలిసారిగా ఐపీఎల్ చాంపియన్‌గా అవతరించింది. ఈ నేపథ్యంలో, ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటిదార్ కు లెజెండరీ ఆటగాడు విరాట్ కోహ్లీ కానుక ఇచ్చాడు. విజయం అనంతరం ఆర్సీబీ డ్రెస్సింగ్ రూమ్‌కు వెళుతున్న సమయంలో కోహ్లీ వెంట ఏబీ డివిలియర్స్ కూడా ఉన్నారు. డ్రెస్సింగ్ రూమ్‌లో ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటిదార్ ఒంటరిగా కూర్చుని, విజయాన్ని ఆస్వాదిస్తున్న దృశ్యం కోహ్లీ కంటపడింది. వెంటనే కోహ్లీ తన ఎంఆర్ఎఫ్ బ్యాట్‌లలో ఒకదానిని తీసుకుని రజత్ పటిదార్‌కు బహుమతిగా ఇచ్చి అభినందించాడు. దిగ్గజం నుంచి లభించిన ఈ అమూల్యమైన బహుమతిని రజత్ పటిదార్ ఆనందంగా స్వీకరించాడు. ఆ బ్యాట్ ను సంతోషంతో ముద్దాడి మురిసిపోయాడు. ఈ సందర్భంగా కోహ్లీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఓ గాయపడిన ఆటగాడి స్థానంలో జట్టులోకి వచ్చి, ఐపీఎల్ విన్నింగ్ కెప్టెన్ గా అవతరించావు... నిజంగా ఎంతటి అద్భుతమైన ఘనత అని రజత్ పటిదార్ ను కొనియాడాడు.

**పటిదార్ ప్రస్థానం - ఎన్నో మలుపులు**

రజత్ పాటిదార్ ప్రయాణం ఎన్నో ఎత్తుపల్లాలతో సాగింది. 2021లో ఆర్‌సీబీ జట్టులోకి వచ్చినప్పటికీ, ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. దీంతో జట్టు అతడిని విడుదల చేసింది. 2022 ఐపీఎల్ వేలంలో ఏ జట్టూ కొనుగోలు చేయకపోవడంతో అన్‌సోల్డ్‌గా మిగిలిపోయాడు. అయితే, లవ్‌నీత్ సిసోడియా గాయపడటంతో అతడి స్థానంలో ఆర్‌సీబీ పాటిదార్‌ను జట్టులోకి తీసుకుంది. ఆ సీజన్ ప్లేఆఫ్స్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌పై పాటిదార్ చేసిన అద్భుతమైన సెంచరీ అతని కెరీర్‌లోనే ఒక కీలక మలుపు. ఈ ప్రదర్శనతో 2023 సీజన్‌కు ఆర్‌సీబీ అతడిని అట్టిపెట్టుకున్నప్పటికీ, మడమ గాయం (అకిలెస్ హీల్ ఇంజ్యూరీ) కారణంగా ఆ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. అయినా పట్టు వదలకుండా, ఐపీఎల్ 2024లో 13 ఇన్నింగ్స్‌లలో 395 పరుగులు చేసి సత్తా చాటాడు. ఫాఫ్ డు ప్లెసిస్ ఫ్రాంచైజీని వీడటంతో, 2025 సీజన్‌కు ఆర్‌సీబీ యాజమాన్యం పటిదార్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది.

**కెప్టెన్‌గా అద్భుత ప్రదర్శన**


మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ అండతో, యువ పటిదార్ తన నాయకత్వ పటిమతో ఆకట్టుకున్నాడు. ఐపీఎల్ 2025 సీజన్ ఆద్యంతం ఆర్‌సీబీ ఆధిపత్యం చెలాయించింది. 2016 తర్వాత తొలిసారిగా లీగ్ దశ ముగిసేసరికి పాయింట్ల పట్టికలో మొదటి రెండు స్థానాల్లో నిలిచి, చివరికి టైటిల్‌ను ముద్దాడింది.



# ఆర్సీబీ సంబరాల్లో విషాదం..

## చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట... 8 మంది మృతి

- బెంగళూరులో ఆర్సీబీ ఐపీఎల్ 2025 విజయోత్సవాల్లో విషాదం
- చిన్నస్వామి స్టేడియం వెలుపల తొక్కిసలాట
- పలువురు అభిమానులకు గాయాలు.. ఆసుపత్రికి తరలింపు
- వేలాదిగా తరలివచ్చిన అభిమానులతో కిక్కిరిసిన స్టేడియం పరిసరాలు



ఐపీఎల్ 2025 ఛాంపియన్‌షిప్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టు సాధించిన చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సంబరాల్లో విషాదం చోటుచేసుకుంది. బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియం వెలుపల అభిమానులు భారీ సంఖ్యలో గుమిగూడటంతో జరిగిన తొక్కిసలాటలో ఎనిమిది మంది మృతి చెందారు. మరో 50 మందికి పైగా గాయాలయ్యాయి. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆర్సీబీ జట్టు ట్రోఫీతో స్టేడియంకు వస్తుందని, ఆటగాళ్లతో కలిసి విజయోత్సవాల్లో పాల్గొనవచ్చని భావించిన వేలాది మంది అభిమానులు బుధవారం సాయంత్రం నుంచే చిన్నస్వామి స్టేడియం వద్దకు పోటెత్తారు. జట్టు రాక కోసం ఎదురుచూస్తూ స్టేడియం గేట్ల వద్ద భారీగా జనం చేరారు. ఈ క్రమంలోనే తోపులాట జరిగింది. క్షతగాత్రులను శివాజీనగర్‌లోని బౌరింగ్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.





ఆర్సీబీ టీమ్‌కు చిన్నస్వామి స్టేడియంలో సాయంత్రం కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీంతో అక్కడకి భారీ సంఖ్యలో అభిమానులు తరలి వచ్చారు. స్టేడియం గేట్లు, సమీపంలోని గోడలు, చెట్లు ఎక్కారు. గేట్-2 నుంచి స్టేడియంలోకి వెళ్లేందుకు ఒక్కసారిగా దూసుకెళ్లారు. అభిమానులను అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. భారీ సంఖ్యలో అభిమానులు రావడంతో స్టేడియం వద్ద తొక్కిసలాట జరిగింది.



# ఓడినా వాడు రాజేరా!

## ఆఖరి వరకు ఆర్సీబీ అభిమానులకు దడ పుట్టించాడుగా



ఐపీఎల్ 2025 ఫైనల్‌లో పంజాబ్ కింగ్స్ ఓటమిపాలైంది. ఇంపార్టెంట్ మ్యాచ్‌లో ఆ జట్టు కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ తక్కువ పరుగులకే పెవిలియన్ చేరాడు. అయితే చివర్లో శశాంక్ సింగ్ మెరుపులు మెరిపించినా ఏం ప్రయోజనం లేకపోయింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.
అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఐపీఎల్ 2025 ఫైనల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు అద్భుత విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌ను 6 పరుగుల తేడాతో ఓడించి.. 18 ఏళ్ల కలను నెరవేర్చుకుంది. 191 పరుగుల లక్ష్యచేధనలో భాగంగా బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్.. కాస్త తడబడింది. ఫైనల్ మ్యాచ్ ఒత్తిడిని తట్టుకోలేక.. ఆ జట్టు బ్యాటర్లు చేతులెత్తేశారు. చివర్లో మెరుపులు మెరిపించినా.. ఫలితం లేకపోయింది.
ఈ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ జస్ట్ ఒక్క బంతితో మిస్ అయిందని చెప్పొచ్చు. చివరి రెండు ఓవర్లలో 42 పరుగులు కావాల్సి ఉండగా.. పంజాబ్ బ్యాటర్ 36 పరుగులు చేశాడు. అలాగే ఆఖరి ఓవర్‌కు 29 పరుగులు కావాల్సి ఉండగా.. మొదటి రెండు డాట్ బాల్స్ మినహా.. మిగిలిన నాలుగు బంతులను బౌండరీలు దాటించేశాడు.
18 ఏళ్ల కల.. అదీ కూడా అనేక ట్రోల్స్‌ను దాటుకుని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఈసారి ఐపీఎల్ ట్రోఫీ గెలిచింది. ఇది కచ్చితంగా ఆ జట్టు మూమెంట్. కానీ చివర్లో మిరాకిల్ చేయబోయిన శశాంక్ సింగ్‌ను మాత్రం ఎవరూ పట్టించుకోలేదు. అతడికి ఒక్క బ్యాటర్ హ్యాండ్ ఇచ్చినా.. మ్యాచ్ ముగించేసేవాడు. పంజాబ్ చివరి వరకు పోరాడింది. కానీ సరైన సమయంలో ఆ జట్టు బ్యాటర్లు పెవిలియన్ చేరడంతో.. చేజేతులా ఓడిపోయింది. చివర్లో శశాంక్ సింగ్ 30 బాల్స్‌లో 61 పరుగులు చేసి పోరాడినా.. ప్రయోజనం లేకపోయింది. ఈ ఓటమితో పంజాబ్ డగౌట్, ఆ ఫ్రాంచైజీ ఓనర్ ప్రీతి జింటాతో పాటు కోచ్ రికీ పాంటింగ్, కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ కూడా నిరాశలో మునిగిపోయారు.

# ఐపీఎల్ ట్రోఫీతో విరాట్..

## భావోద్వేగ క్షణాలను పంచుకున్న అనుష్క శర్మ!

18 ఏళ్ల తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు తొలి ఐపీఎల్ టైటిల్
భర్త విరాట్ కోహ్లీ విజయాన్ని చూసి మురిసిపోయిన నటి అనుష్క శర్మ
బెంగళూరు వీధుల్లో వెల్లువెత్తిన అభిమానుల ఆనందోత్సాహాలు
ట్రోఫీతో బస్సులో ఉన్న విరాట్ వీడియోను “నమ్మ బెంగళూరు” క్యాప్షన్‌తో పంచుకున్న అనుష్క



18 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టు తమ తొలి ఐపీఎల్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఈ చారిత్రక విజయంతో స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ అర్ధాంగి, ప్రముఖ బాలీవుడ్ నటి అనుష్క శర్మ ఆనందంలో మునిగిపోయారు.

**అనుష్క శర్మ సంబరాలు, బెంగళూరులో ఫ్యాన్స్ జోష్**

బుధవారం అనుష్క శర్మ తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక ప్రత్యేక వీడియోను పంచుకున్నారు. ఐపీఎల్ ట్రోఫీతో బస్సులో ఉన్న విరాట్ కోహ్లీ, అభిమానుల మధ్య నుంచి వెళుతున్న దృశ్యమది. అహ్మదాబాద్ నుంచి బెంగళూరు చేరుకున్న ఆర్సీబీ జట్టుకు అభిమానులు బ్రహ్మరథం పట్టారు. బస్సు ముందు వేలాదిగా అభిమానులు గుమిగూడగా, వారిని అదుపు చేయడానికి స్థానిక బెంగళూరు యంత్రాంగం తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. వీధులన్నీ అభిమానుల కేరింతలతో హెూరెత్తాయి. ఈ వీడియోకు అనుష్క “నమ్మ బెంగళూరు” అని క్యాప్షన్ జోడించారు.

**భావోద్వేగ క్షణాలు**

గత రాత్రి మ్యాచ్ ముగిసిన వెంటనే, ఆనందంతో కన్నీళ్లు పెట్టుకున్న విరాట్ కోహ్లీ నేరుగా అనుష్క శర్మ వద్దకు పరుగెత్తుకెళ్లాడు. అనుష్క తన భర్తను ఆలింగనం చేసుకుని అభినందనలు తెలిపారు. స్టేడియంలో ఉన్న కెమెరాలన్నీ ఈ దృశ్యాన్ని బంధించాయి. విరాట్ కోహ్లీకి ఈ విజయం ఎంతో ప్రత్యేకమైనది. ఏళ్ల తరబడి ఆర్సీబీ జట్టుకు అండగా నిలుస్తూ, ప్రతీ సీజన్‌లో, ప్రతీ గేమ్‌లో మద్దతు ఇస్తున్న అసంఖ్యాక అభిమానులకు ఈ విజయం గొప్ప కానుకగా నిలిచింది.



# కమల్ వ్యాఖ్యతో రాజ్యసభ నామినేషన్ వాయిదా



కన్నడ వివాదంతో రాజ్యసభ నామినేషన్‌కు బ్రేక్ కమల్ హాసన్ వ్యూహాత్మక వెనకడుగుప్రముఖ సినీనటుడు, మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) అధినేత తన రాజ్యసభ నామినేషన్ ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేసుకున్నారని తెలుస్తోంది. ఇటీవల జరిగిన ఆయన సినిమా 'థగ్ లైఫ్' ప్రచార కార్యక్రమంలో కన్నడ భాషపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు తీవ్ర విమర్శలకు గురవడంతో, రాజకీయంగా కొత్త వివాదాన్ని తీసుకువచ్చాయి. ఈ పరిణామాల నేపథ్యంలో తన అభ్యర్థిత్వ ప్రక్రియను వాయిదా వేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు ఆయన పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. తమిళనాడు రాజకీయాల్లో కమల్ హాసన్ పాత్ర 2018లో కమల్ హాసన్ ఎంఎన్ఎం పార్టీని స్థాపించారు. ఈ పార్టీ ప్రస్తుతం విపక్ష ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉంది. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో తమిళనాడులో డీఎంకే, కాంగ్రెస్ కూటమికి ఎంఎన్ఎం మద్దతు ప్రకటించింది. ఈ ఒప్పందంలో భాగంగా, రాష్ట్రంలోని 39 లోక్ సభ స్థానాలతో పాటు పుదుచ్చేరిలోని ఒక స్థానంలో ఎంఎన్ఎం ప్రచారం నిర్వహించింది. దీనికి ప్రతిఫలంగా, 2025లో జరిగే రాజ్యసభ ఎన్నికల్లో ఎంఎన్ఎం పార్టీకి ఒక స్థానాన్ని కేటాయించేందుకు డీఎంకే నేతృత్వంలోని కూటమి అంగీకరించింది. ఈ ఒప్పందం మేరకే కమల్ హాసన్ రాజ్యసభకు వెళ్లనున్నారని డీఎంకే-ఎంఎన్ఎం వర్గాలు ఇటీవలే ధృవీకరించాయి. వివాదాస్పద వ్యాఖ్యలు కన్నడలో ఆగ్రహావేశాలు'థగ్ లైఫ్' సినిమా ఈవెంట్‌లో కమల్ హాసన్ చేసిన ఒక వ్యాఖ్య, "కన్నడ భాష తమిళం నుంచే పుట్టింది" అనే మాట, కన్నడ ప్రజల మనోభావాలను దెబ్బతీయడం కలగజేసింది. ఈ వ్యాఖ్యలపై కర్ణాటకలో తీవ్ర స్పందన వ్యక్తమైంది. పలువురు రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు, సామాజిక వేదికలు కమల్‌పై మండిపడ్డారు. దీంతో కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కమల్ హాసన్ వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ 'థగ్ లైఫ్' సినిమాను నిషేధించాలని కోరుతూ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించింది. న్యాయస్థానం కూడా ఈ వ్యాఖ్యలపై అసహనం వ్యక్తం చేస్తూ, సరైన సమయంలో క్షమాపణలు చెప్పి వివాదం ముగించుకోవచ్చు అని సూచించింది. కానీ కమల్ హాసన్ కేవలం వివరణాత్మకంగా ఒక లేఖ రాసినా, అందులో క్షమాపణ వచనం మాత్రం లేకపోవడం గమనార్హం. రాజ్యసభ నామినేషన్‌కు విరామం పార్టీ లోపల వ్యూహాలపై చర్చ ఈ వివాదంతో కమల్ హాసన్ వ్యక్తిగతంగా, రాజకీయంగా నష్టపోవచ్చన్న ఆందోళనతో తాత్కాలికంగా రాజ్యసభ నామినేషన్‌ను వాయిదా వేసుకున్నారు. ఇది ఆయన యొక్క రాజకీయ పరిపక్వతను సూచించే నిర్ణయం అని అనేక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 'థగ్ లైఫ్' సినిమా వివాదం పూర్తిగా సద్దుమణిగేవరకు, అలాగే కన్నడ ప్రేక్షకుల విశ్వాసం తిరిగి గెలుచుకునేవరకు, రాజ్యసభ నామినేషన్‌ను ముందుకు సాగించరాదన్నది కమల్ హాసన్ వ్యూహం. ఈ విషయంలో ఎంఎన్ఎం పార్టీలో తీవ్ర చర్చలు జరుగుతున్నాయి. ఒకవైపు కమల్ హాసన్ సినిమాతో సంబంధించి తన క్రియేటివ్ ఇమేజ్‌ను కాపాడుకోవాలనుకుంటే, మరోవైపు రాజకీయంగా అవకాశాలను కోల్పోకూడదన్న ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు.

# లక్షల మందిని మోసం చేస్తున్న సమంత..!




సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉంటూ పలు పోస్టులు పెడుతు ఉంటుంది టాలీవుడ్ స్టార్ బ్యూటీ సమంత. సమంతకు మయోసైటీస్ రావడంతో గత రెండేళ్ల నుంచి ఇండస్ట్రీకి దూరంగా ఉంటుంది. ఇటీవల నిర్మాతగా మారి 'శుభం' చిత్రాన్ని తెరకెక్కించింది. అయితే ఆమె ఇటీవల పెట్టిన పోస్ట్‌పై నెట్టింట విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తప్పుడు సమాచారం అందిస్తుందంటూ ఓ డాక్టర్ సంచలన పోస్ట్ పెట్టడంతో అది కాస్త హాట్ టాపిక్‌గా మారింది. సమంత 'నికోటినామైడ్ మోనోన్యూక్లియోటైడ్' సప్లిమెంట్లను ప్రమోట్ చేయడంపై విమర్శలు ఎదుర్కొంటుంది. ఆమె చెప్పేవన్నీ అబద్ధాలేనని ప్రముఖ డాక్టర్ సిరియాక్ అబ్బీ ఫిలిప్స్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ సంచలన పోస్ట్ పెట్టాడు. ఈప్రొడక్ట్స్ వాడితే శక్తి పెరుగుతుందని, ఏకాగ్రత పెరుగుతుందని ఆమె చెప్పింది. సమంత ఓ సైన్స్ తెలియని నటి. ఆ కంపెనీ మోసపూరితమైనది. నాడ్ అనేది శరీర జీవక్రియకు ముఖ్యమైన కోఎంజైమ్. అయితే nmnఅనేది నాడ్ స్థాయిలను పెంచుతుందని, ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని ప్రచారంలో ఉన్న ఒక సప్లిమెంట్. చాలామంది nmn ను వృద్ధాప్యాన్ని తగ్గించే అద్భుత ఔషధంగా మార్కెట్ చేస్తున్నారు. దీనికి శాస్త్రీయ ఆధారాలు కూడా లేవు. దీనివల్ల శరీరం శోషణకు గురవుతుంది. అవయవాలకు చేరుతుందని ఎటువంటి ఆధారాలు లేవు. అని పెట్టాడు. అంతేకాకుండా దీనికి సంబంధించిన పలు షాకింగ్ విషయాలను వెల్లడించారు. కొన్ని లక్షలమంది ఫాలోవర్స్‌ను మోసం చేస్తుదని అన్నారు. ఇక ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు ఫ్రాడ్ సప్లిమెంట్లను ప్రచారం చేస్తున్నందుకు సమంతను తిట్టిపోస్తున్నారు.



# హీరోయిన్లు ఆట బొమ్మలు కాదు:నిత్యా మీనన్

హీరోయిన్ నిత్యా మీనన్ సోషల్ మీడియాలో ఒక్కోసారి ఉన్నట్టుండి ఫైర్ అవుతూ ఉంటుంది. ఇప్పుడు కూడా అలాంటి సందర్భమే వచ్చింది. తన తప్పు లేకుండా ట్రోలింగ్ చేస్తున్న ఓ బ్యాచ్ కు ఆమె తిరుగులేని కౌంటర్ ఇచ్చింది. ఇంతకీ విషయం ఏంటంటే.. ఇటీవల ఓ కార్యక్రమానికి హాజరైంది నిత్యా మీనన్. అక్కడికి ఆమె అభిమానులు చాలామంది వచ్చారు. ఓ అభిమాని, ఆమెకు దగ్గరగా వెళ్లాడు. షేక్ హ్యాండ్ ఇవ్వడానికి ప్రయత్నించాడు. కానీ నిత్యామీనన్ మాత్రం షేక్ హ్యాండ్ ఇవ్వలేదు. అతడికి రెండు చేతులతో నమస్కారం పెట్టి వెళ్లిపోయింది. ఆ వెంటనే స్టేజ్ ఎక్కిన ఆమె, ఓ నటుడిని మాత్రం కౌగిలించుకొని షేక్‌హ్యాండ్ ఇచ్చింది. దీనిపై చాలామంది ఆమెను విమర్శించారు. ఈ విమర్శలపై నిత్యా మీననే స్పందించింది. చాలామంది మమ్మల్ని ఈజీగా టచ్ చేయొచ్చనే ఆలోచనతో ఉంటారని, హీరోయిన్లు ఆట బొమ్మలు కాదనే విషయాన్ని అంతా గుర్తించాలంటూ కౌంటర్ ఇచ్చింది.

# బన్నీ వాస్‌తో చేతులు కలిపిన ప్రియదర్శి..

## 'మిత్రమండలి' అంటూ కొత్త ప్రయాణం



'బలగం', 'కోర్టు', 'సారంగపాణి జాతకం' వంటి చిత్రాలతో నటుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న ప్రియదర్శి ఇప్పుడు మరో కొత్త ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. గీతా ఆర్ట్స్ 2 బాధ్యతల నుంచి విరామం తీసుకున్న నిర్మాత బన్నీ వాస్, తన సొంత బ్యానర్ బన్నీ వాస్ వర్క్స్‌ని ప్రారంభించి, దానిలో మొదటి సినిమాగా ఒక కొత్త ఎంటర్‌టైనర్‌ను నిర్మించబోతున్నారు. ఈ చిత్రానికి మిత్రమండలి అనే టైటిల్ ఖరారు చేసినట్లు సమాచారం. ఈ చిత్రంలో కథానాయకుడిగా నటిస్తున్నాడు ప్రియదర్శి. ఈ మూవీకి సంబంధించి అప్‌డేట్‌ను త్వరలోనే వెల్లడించనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇక ఈ సినిమాను బన్నీ వాస్‌తో పాటు, 'హాయ్ నాన్న' ఫేమ్ ఐరా ఎంటర్‌టైన్‌మెంట్స్ సప్త అశ్వ క్రియేషన్స్ నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నిర్మించబోతున్నాయి. కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాతో ఎస్ విజయేంద్రను దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. ఆర్ఆర్ ధృవన్ సంగీతం అందించబోతున్నాడు.

## వెండితెరపై ఇప్పుడు

# సామాన్యుడే హీరో!

**విదేశాల్లో విహరిస్తూ వెళుతున్న కథలు**

**భారీతనంతో భయపెడుతూ వస్తున్న సినిమాలు**

**ప్రేక్షకుల అభిరుచిలో మార్పు**

**తమిళ .. మలయాళ భాషల్లో సహజత్వానికి పెద్దపీట**

**కథాబలం కలిగిన సినిమాలకే ఆదరణ**

ఏ కథకైనా స్థానికత అవసరం .. ఇది మన ఊరు కథ .. మనచుట్టూ జరుగుతున్న కథ అనే భావన ఆడియన్స్ కి కలగాలి. అప్పుడే ఆ కథకి వాళ్లు కనెక్ట్ అవుతారు. అలా కాకుండా కథ అనేది ఫారిన్ రోడ్లపై పరిగెత్తుతూ ఉంటే, హీరో అనేవాడు ఆకాశంలో నుంచి ఊడిపడినట్టుగా ప్రవర్తిస్తూ ఉంటే, ఇది మనకి సంబంధించిన కథ కాదు .. తెరపై ఎమోషన్స్ తో మనకి పనిలేదని అనుకుంటాడు. అక్కడే కథ నుంచి ప్రేక్షకుడు వేరైపోతాడు. ఆడియన్స్ మనసులలోకి వెళ్లలేకపోయిన కథ, థియేటర్లలోని కుర్చీల సందులో కూలబడుతుంది. ఎన్నో వందల సినిమాలకి కథలను అందిస్తూ వచ్చిన పరుచూరి బ్రదర్స్ కూడా, చాలా సందర్భాలలో స్థానికత గురించి ప్రస్తావించారు. కథానాయకుడు మనవాడే .. మనలాంటివాడే అనే ఫీలింగ్ ఆడియన్స్ కి కలగాలి. పదిమందిని కొట్టే హీరో కంటే కూడా, తమకు మాదిరిగా పరిస్థితులను ఎదుర్కొనే సామాన్యుడైన కథానాయకుడినే వారు ఇష్టపడతారు. ఇటీవల తమిళం నుంచి వచ్చిన 'టూరిస్ట్ ఫ్యామిలీ' .. మలయాళం నుంచి వచ్చిన 'తుడరుమ్' సినిమాలు కూడా ఇదే విషయాన్ని మరోమారు నిరూపించాయి. అందరినీ అనుమానిస్తూ .. అహంభావంతో నాలుగు గోడల మధ్య కూర్చోకు. అందరినీ కలుపుకుపోతూ జీవించడంలోనే అసలైన ఆనందం ఉందని 'టూరిస్ట్ ఫ్యామిలీ' చెబుతుంది. తన కుటుంబం కోసం అన్నింటినీ ఓర్చుకుని సహనంతో సర్దుకుపోయే సామాన్యుడు, ఆ కుటుంబమే దెబ్బతినే పరిస్థితి వస్తే మొండి ధైర్యంతో ముందుకు వెళతాడనే విషయాన్ని 'తుడరుమ్' చెబుతుంది. భాషలు వేరైనా ఈ రెండు కథలు ఆడియన్స్ కి కనెక్ట్ కావడానికి కారణం, అవి సామాన్యుడి నుంచి పుట్టినవే కావడం .. సామాన్యుడి చుట్టూ తిరిగేవే కావడం అని చెప్పాలి.



TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339